

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 122 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 30, మార్చి 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్








## పాస్టర్ హత్యపై..

# స్పష్టత ఇవ్వని ప్రభుత్వం !

మీడియా ఛానల్స్ తప్పుడు ప్రచారాలను ఆపాలి

కేసు విచారణలో కొనసాగుతుండగా యాక్సిడెంట్ అని ఎందుకు తేల్చేస్తున్నారు?

పగడాల ప్రవీణ్ హత్య కేసులో ఇంకా కొనసాగుతున్న ఉత్కంఠ

"హత్య ఆనవాళ్లు స్పష్టంగా కనిపిస్తున్నప్పటికి విచారణ ఎ వేగవంతంలో లోపంముంది

అనుమానాస్పద మృతా... యాక్సిడెంట్ మృతా...

నిర్ధారించలేకపోతున్న అధికార యంత్రంగాలు

పోస్టుమార్టం నివేదికలో దాడి వివరాలు తేల్చబడేనా! ?

పోస్టుమార్టం నివేదికను మార్చే కుట్రలు జరుగుతున్నాయా !

సరిగ్గా క్రైస్తవ శ్రమదినాల్లోనే పాస్టర్ పగడాలను హతమార్చారు

ప్రపంచ క్రైస్తవం పగడాల హత్యపై కన్నీరు పెడుతుంది

హత్య దర్యాప్తును వేగవంతం చేసి త్వరితగతిన చేదించండి

పగడాల కుటుంబానికి దిక్కెవరు : డాక్టర్ బరిగెల శివ

తెలుగు రాష్ట్రాల్లోని క్రైస్తవులనే కాకుండా దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవ సమాజాన్ని ఒక్కసారిగా దుఃఖసాగరంలోనికి నెట్టివేసిన సంఘటనలో భాగంగా పాస్టర్ రెవరెండ్ పగడాల ప్రవీణ్ హత్య కేసు సంచలనంగా మారిందని డాక్టర్ బరిగెల శివ తన బాధను వ్యక్తపరిచారు. జరిగిన సంఘటన పట్ల అత్యంత లోతైన కోణంలో విచారణ అంశాలను పరిగణలోనికి తీసుకొని పాస్టర్ మరణం ముమ్మాటికి హత్తైనని నిర్ధారణకు రావాల్సి ఉందన్నారు. ప్రవీణ్ పగడాల పరిజ్ఞానాన్ని తట్టుకోలేకనే హతమార్చారని దిగ్భ్రాంతి చెందారు. పోలీస్ విచారణ పారదర్శకంగా జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

– హైదరాబాద్ జై భీమ్ డెస్క్

6



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



## ఓయూ వీసీ ఆదర్శవంతులు

విద్యా ప్రమాణాలకు వన్నెతెస్తున్న వీసీ ఆచార్య కుమార్

యావత్ తెలంగాణ విశ్వవిద్యాలయాల్లోనే ప్రదములుగా పేరు గడిస్తున్నారు

గత పదేళ్లలో ఓయూ విద్యా ప్రమాణాలు అణిచి వేయబడ్డాయి

ఆచార్య కుమార్ అధికారంలో పేద విద్యార్థులకు మేలు జరుగుతుంది

అన్నింటికన్నా విద్యా ప్రమాణాలను పెంచడమే తన లక్ష్యం

ఓయూ వీసీ పాలనను అభినందించిన జై భీమ్ చైర్మెన్

వివరాలు 5లో

జీపీఓలుగా మాజీ వీఆర్ఓలు, వీఆర్ఏలు..

## తెలంగాణ ప్రభుత్వం జీఓ

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్




గ్రామ పాలన అధికారులుగా మాజీ వీఆర్వోలు, వీఆర్ఏల నియామకంపై తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ చేసింది. విధివిధానాలు, అర్హతలు ఖరారు చేస్తూ రెవెన్యూ శాఖ జీవో ఇచ్చింది. డిగ్రీ అర్హత ఉన్న మాజీ వీఆర్ఓలు, వీఆర్ఏలకు జీపీఓలుగా అవకాశం కల్పించ నుంది. ఇంటర్‌తో పాటు ఐదేళ్లు వీఆర్వో లేదా వీఆర్ఏగా అనుభవం ఉన్నవారు దీనికి అర్హులు. స్క్రీనింగ్ పరీక్ష ద్వారా ఎంపిక జరుగుతుందని జీఓలో ప్రభుత్వం పేర్కొంది.

హైదరాబాద్‌లో..

## లింక్ రోడ్ల నిర్మాణం




6

ట్రాఫిక్ రద్దీని తగ్గించేలా నిర్మాణాలు

భూసేకరణకు వెనకాడకుండా రోడ్లు

అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి







## హిమాచల్ నుంచి విద్యుత్ కొనుగోళ్లు

సిఎం సుఖ్విందర్ సమక్షంలో ఎంవోయూ

నిరంతరంగా విద్యుత్ లభ్యతే కారణమన్న భట్టి



## మయన్మార్‌లో ? వరుస భూకంపాలు

భూ ప్రకంపనలతో వణికిపోతున్న జనాలు

ఇప్పటికే వేయి దాటిన మృతుల సంఖ్య

ముమ్మరంగా సహాయక చర్యలు

భారత్ సాయం అందచేత...

ఆపరేషన్ బ్రహ్మగా నామకరణం

6

## బాధల్లో ఉన్న పేదలకు బాంధవుడు డాక్టర్ బాలస్వామి

పేదల కష్టాలు తీర్చే మనసున్న పోలీస్ ఉన్నత అధికారి

ఎక్కడ పోస్టింగ్ నిర్వహించిన కాంప్రమైజ్ అవ్వని పోలీస్ అధికారి

పోలీస్ శాఖలో డాక్టర్ బాలస్వామి ఐపీఎస్ కు ప్రత్యేకమైన పేరు కలదు

డాక్టర్ బాలస్వామి ఐపీఎస్‌ను కలిసిన జై భీమ్ చైర్మన్ డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)

శనివారం హైదరాబాద్ పోలీస్ శాఖలో ఒక మహోన్నతమైన పోలీసు అధికారి డాక్టర్ బాలస్వామి ఐపీఎస్ ను జై భీమ్ సంస్థల ఫౌండర్,చైర్మన్ డాక్టర్ బరిగెల శివ తన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి మహనీయుల చిత్రపటాన్ని బహుకరించి గౌరవించారు. ఈ సందర్భంగా జై భీమ్ చైర్మెన్ మాట్లాడుతూ ప్రజల సేవకు కట్టుబడి పని చేసే డాక్టర్ బాలస్వామి ఐపీఎస్ లాంటి అధికారులు పోలీస్ శాఖలో చాలా అరుదుగా చూస్తామన్నారు. పోలీస్ వృత్తి పట్ల సహృదయ భావంతో పనిచేస్తూ ఉన్నందున బాలస్వామి ఐపీఎస్ అధికారిపై సామాన్య ప్రజలకు ఎంతో గౌరవం ఉంటుందన్నారు. ప్రజల పట్ల ఎంతో మృదు స్వభావాన్ని కనపరుస్తూ దానిని సేవలో అమలుపరిచి చూపించే బాలస్వామి లాంటి ఐపీఎస్ అధికారులు కేవలం ప్రజల సేవ కొరకే పరితపిస్తున్నట్లుగా చూడగలమన్నారు. ఇంత మంచి ఉదార స్వభావం కలిగిన పోలీస్ ఉన్నతాధికారి రానున్న కాలంలో ఆయురారోగ్యాలతో మరిన్ని ఉన్నతమైన పదోన్నతులు పొందుకోవాలని తన స్థాయికి మించి ప్రజలకు సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రోల ప్రవీణ్ తదితరులు ఉన్నారు.



## సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం

దేశంలో తెలంగాణలో మాత్రమే పంపిణీ

సన్నబియ్యంతో అదనంగా 2800 కోట్ల భారం

నేడు సిఎం రేవంత్ చేతుల మీదుగా ప్రారంభం

పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

6



# దివ్యాంగులకు యూనిక్ డిజేబిలిటీ ఐడెంటిటీ (యూడీఐడీ) కార్డుల అవగాహన సదస్సు



**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ వరంగల్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు యూనిక్ డిజేబిలిటీ ఐడెంటిటీ (యూడీఐడీ) కార్డుల అవగాహన సదస్సు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిఆర్డిఓ పిడి కౌసల్యాదేవి జెడ్పిసిఓ రాంరెడ్డిలు పాల్గొని యుడిఐడి మీద పవర్ ప్రెసెంటేషన్ ద్వారా దివ్యాంగులకు ఐడి కార్డ్ ఆన్లైన్లో అప్లై చేసే తీరును అవగాహన కల్పించడం జరిగింది. ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న దివ్యాంగులకు యుడిఐడి పైన సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ తో చర్చించి దివ్యాంగుల సమస్యలు పరిష్కారానికి న్యూరాలజిస్ట్ సైకాలజిస్ట్ తదితర స్పెషలిస్టులతో చర్చించడం జరిగింది. దివ్యాంగుల గుర్తింపు కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా యూనిక్ డిజేబిలిటీ ఐడెంటిటీ (యూడీఐడీ) కార్డులను జారీ చేస్తోందని. ఈ కార్డులు ఉన్న వారికి మాత్రమే కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తిస్తాయని స్పష్టం చేశారు. రాష్ట్ర స్థాయిలో ఇప్పటికే సదరం సర్టిఫికెట్స్ తీసుకున్న వారికి యూడీఐడీ కార్డులను ఆటోమేటిక్ గా జనరేట్ చేసి వారి ఇంటికి పంపిస్తారని వారు పేర్కొన్నారు. ఫిబ్రవరి 14 వరకు సదరం క్లోజ్ చేయబడిందని మార్చి నుండి యుడిఐడిలోకి మార్చడం జరిగిందని జిల్లాలో మొట్టమొదటి యూడిఐడి సర్టిఫికెట్ ఇష్యూ చేయడం కూడా జరిగిందని వారు అన్నారు. కొత్తగా సర్టిఫికెట్ కావాల్సిన వారు, సదరం సర్టిఫికెట్ గడువు ముగిసినా రెన్యూవల్ చేసుకోవాల్సిన వారు మాత్రం కార్డు కోసం అప్లై చేసుకోవాలని వారు అన్నారు. ఈ యూడీఐడీ కార్డ్ వల్ల దివ్యాంగులకు మరింత ప్రయోజనం కలుగుతుందని,

**ఆన్లైన్లో అప్లికేషన్ యూడీఐడీ కార్డు కోసం దివ్యాంగులు..**

www.swavlambancard.gov.in వెబ్సైట్లో నేరుగా గానీ, మీ సేవ ద్వారా గానీ అప్లై చేసుకోవాలని సూచించారు. గతంలో మాదిరిగానే జిల్లా హాస్పిటల్లో నిర్వహించే మెడికల్ క్యాంపు నకు వారికి నిర్ధారించిన తేదిలో తప్పకుండ హాజరు కావాలని, అక్కడ వారికి స్లాట్ కేటాయించి మెడికల్ క్యాంప్ ఎప్పుడు ఉంటుందనేది ఫోన్ ద్వారా తెలియజేస్తారని పేర్కొన్నారు. వారు చెప్పిన రోజున క్యాంపు నకు హాజరైతే సంబంధిత డాక్టర్లు వారికి వైద్యపరీక్షలు నిర్వహించి వైకల్యం శాతాన్ని నిర్ధారిస్తారన్నారు. ఆ వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తారని దాని ప్రకారం యుడిఐడి కార్డులను పోస్ట్ ద్వారా ఇంటికే వస్తుందని పేర్కొన్నారు. ఆ వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తారని, దాని ప్రకారం యూడీఐడీ కార్డును పోస్టులో ఇంటికే పంపుతారన్నారు. 21 రకాల వైకల్యాలకు.. వికలాంగుల హక్కుల చట్టం (ది రైట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిజేబిలిటీ యాక్ట్) 2016 ప్రకారం కేంద్ర ప్రభుత్వం 21 రకాల వైక్యాలను గుర్తించిందని అన్నారు. ఇప్పటివరకు సదరంలో బ్లైండ్నెస్లో విజన్,లెప్రసీ క్యూర్డ్, హియరింగ్ ఇంపేయిర్మెంట్, లోకోమోటర్ డిజేబిలిటీ, మెంటల్ రిటార్డేషన్, మెంటల్ ఇల్ నెస్కు మాత్రమే సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారు. యూడీఐడీలో యాప్ లో ఈ ఏడు రకాలతో పాటు మరో 14 రకాలను సైతం చేర్చారు. ఆటిజమ్ స్పెక్ట్రమ్, సెరబ్రల్ పాల్సీ, క్రానిక్ న్యూరోలాజికల్ కండిషన్స్, డ్వార్ఫిజమ్ (మరుగుజ్జు), హీమోఫీలియా, మల్టీపుల్ స్కెరోసిస్, మస్క్యులర్ డిస్ట్రోఫీ, పార్కిన్సన్, సికిల్సెల్, స్పెసిఫిక్ లెర్నింగ్ డిజేబిలిటీ, స్పీచ్ అండ్ లాంగ్వేజ్ డిజేబిలిటీ, థలసేమియా, ఆసిడ్ అటాక్ విక్టిమ్స్, మల్టీపుల్ డిజేబిలిటీస్ను సైతం యూడీఐడీలో చేర్చారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన యూడీఐడీ కార్డుల కోసం దివ్యాంగులు మీ%-%సేవలో అప్లై చేసుకోవాలి లేదా తమ దగ్గర ఉన్న ఫోన్ లేదా కంప్యూటర్ లలో నైన www.swavlambancard.gov.in లాగిన్ లో కెళ్ళి తమ పేర్పు నమోదు చేసుకోవాలని అన్నారు. ఇప్పటికే సదరం సర్టిఫికెట్ పొందిన వారికి యూడీఐడీ కార్డు డైరెక్ట్ గా వారు నమోదు చేసుకున్న ఇంటి అడ్రస్ కు పోస్ట్ ద్వారా వస్తుందన్నారు. కొత్తగా సర్టిఫికెట్ కావాల్సిన వారు, గతంలో సదరంలో రిజెక్ట్ అయిన వారితో పాటు సదరం సర్టిఫికెట్ గడువు ముగిసిన రెన్యూవల్ కోసం ఎదురుచూస్తున్న వారు మాత్రమే యూడీఐడీ కోసం అప్లై చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి ఎంజీఎం సూపర్డెంట్ కిషోర్, కంటి ఆసుపత్రి సూపరిండేట్ భారత్ కుమార్, డిఎం అండ్ హెచ్ఓ సాంబశివరావు, ప్రిన్సిపాల్ నర్సంపేట మెడికల్ కాలేజ్, సంబంధిత శాఖల అధికారులతో పాటు వరంగల్ జిల్లా వికలాంగుల కమిటి సభ్యులు తదితరులు హాజరు కావడం జరిగింది.

# మహానీయుల జయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి

**మహానీయుల జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ అంకేశ్వరపు రాంచందర్ రావు**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఏప్రిల్ 5 వ తేదీ భారత దేశ మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్,14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని రాంచందర్ రావ్ పిలుపునిచ్చారు. శనివారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కుల, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహానీయుల జయంతి ఉత్సవాల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమీటీ చైర్మెన్గా అంకేశ్వరపు రాంచందర్ రావు, వైస్ చైర్మన్ లుగా బండారి సురేందర్, చుంచు రాజేందర్, గద్దల సుకుమార్, డైరెక్టర్ లుగా జువ్వాడి కిషన్, ఎర్ర చంద్రమౌళి, కునమళ్ళ అనిత, చిలువేరు సంపత్, బొర్ర సంపూర్ణలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యంఎస్పి జాతీయ నేత, జిల్లా ఇంచార్జి మంద కుమార్ మాదిగ, యంఆర్పిఎస్ జాతీయ నాయకులు పుట్ట రవి, బొట్ల బిక్షపతి, దళిత సంఘం సీనియర్ నాయకులు రడపాక పరంజ్యోతి, ఆల్ ఇండియా అంబేడ్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి సింగారపు రవి ప్రసాద్,టిజివిపి రాష్ట్ర నాయకులు మేడ రంజిత్ కుమార్,బొక్కల వెంకటస్వామి ఎంఆర్పిఎస్ (టి) తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఐపీఎస్ అధికారితో సహా మరో వ్యక్తి మృతి

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

నాగర్ కర్నూల్ జిల్లాలో శనివారం మధ్యాహ్నం చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో మహారాష్ట్రకు చెందిన ఐపీఎస్ అధికారి దుర్మరణం చెందారు. అమ్రాబాద్ మండలం శ్రీశైలం హైవేలో పగవర పల్లి?దోమల పెంట మధ్యలో ఎదురుగా వస్తున్న బస్సును కారు ఢీకొట్టింది. అయితే ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా, అందులో సుధాకర్ పటేల్ అనే ఐపీఎస్ అధికారి ఉన్నట్లు గుర్తించారు. వీరం తా కారులో మహారాష్ట్ర నుంచి బయల్దేరి శ్రీశైలం వెళుతున్నట్లుగా సమా చారం. ఈ ప్రమాదంలో గాయపడిన మరొకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంపై ఈగలపెంట ఎస్ఐ వీరమల్లు సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ నుంచి కొందరు శ్రీశైలం మల్లన్న దర్శనానికి ఇన్నోవా కారులో వెళ్తున్న క్రమంలో సరిగ్గా దోమల పెంట గ్రామ సమీపంలోకి రాగానే శ్రీశైలం వైపు నుంచి హైదరాబాద్ వెళుతున్న పీకేట్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, ఇన్నోవా కారు ఎదురెదురుగా ఢీ కొనడంతో ఇన్నోవా కారు లో ఉన్న ఇద్దరికీ బలమైన గాయాలు అయ్యాయి. వెంటనే క్షతగాత్రులను ఒక ప్రైవేటు అంబులెన్స్ తో పాటు ఈగల పెంట ఎస్సై పోలీసు వాహనంలో అచ్చం పేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులలో ఒకరు డాక్టర్ సుధాకర్ పటేల్ ఐపీఎస్ మహారాష్ట్ర, రాజేంద్రనగర్ పోలీస్ అకాడమీలో విధులు నిర్వహిస్తున్నారని, తెలిసింది,ఈయనకు తల పై బలమైన గాయాలు అయినట్లు సమాచారం. మరొక వ్యక్తి భగవత్ కృష్ణారావు రెండు కాళ్లకు బలమైన గాయాలు అయ్యాయని సమాచారం. అచ్చంపేట ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ ప్రధాన రహదారి వెల్దండ సమీపంలో ఉన్న ఎన్నం ప్రైవేట్ ఆసుపత్రికి తరలిం చగా చికిత్స పొందుతూ ఇద్దరు మరణించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



# పోలీస్ ట్రైనింగ్ సెంటర్ మడికొండలో శ్రమదానం



**వరంగల్ జై భీమ్ న్యూస్**

గౌరవ వరంగల్ సీపీ ఆదేశాల మేరకు అడిషనల్ డీసీపీ (అడ్మిన్) ఇన్చార్జి ప్రిన్సిపాల్ సూచన మేరకు వరంగల్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ మడికొండ నందు వైస్ ప్రిన్సిపాల్ రమణ బాబు ఎసిపి ఆధ్వర్యంలో శనివారం రోజున ఉదయం పరిసరాల పరిశు భ్రత కొరకు శ్రమదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సిటిసి ఆర్ఐ, ఎస్ఐలు ఇండోర్ ఔట్డోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# నియో గీతాంజలి స్కూల్లో ఘనంగా ఉగాది సంబరాలు



**కూకట్ పల్లి మార్చ్29 (జై భీమ్ న్యూస్)**

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నిజాంపేటలోని నియో గీతాంజలి స్కూల్లో వేడుకలు వైభవంగా జరిగాయి.ఉగాది పండుగను పురస్కరించుకొని విద్యార్థులు పలు రాష్ట్రాల సాంప్రదాయ వస్త్రాలు ధరించి అందర్నీ ఆకట్టుకున్నారు.నియో గీతాంజలి డైరెక్టర్ రమాదేవి ప్రిన్సిపాల్ రఘుబాల లు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ రఘుబాల స్కూల్ డైరెక్టర్ రమాదేవి మాట్లాడుతూ సాంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ ఉగాది పండుగ యొక్క విశిష్టతలను భవిష్యత్ తరాలకు కళ్ళకు కట్టినట్టుగా పండుగ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.ఇందులో భాగంగా ఉగాది పంచాంగాన్ని చదివి వినిపించి అందరికీ ఉగాది పచ్చడిని పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు నూతన సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య జిల్లా ప్రజలకు నూతన సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు వారి పండుగలు ఉగాది పండుగతోనే మొదలవుతాయని శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ జిల్లా ప్రజలందరి జీవితంలో కొత్త వెలుగులు నింపాలని, ప్రజల జీవితాల్లో విజయాలు, సంపదలు, సంతృప్తి సమృద్ధిగా సమకూరాలని, యువత కొత్త ఆశయాలు, ఆలోచనలతో ముందుకు సాగాలని, జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

# ఏప్రిల్ 14న పబ్లిక్ హాలీడే ప్రకటించిన కేంద్రం

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**



ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి రోజును పబ్లిక్ హాలీడేగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దేశ వ్యాప్తంగా అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు ఏప్రిల్ 14న ప్రభుత్వ సెలవు దినంగా అధికారికంగా పాటించాలని నోటిఫికేషన్ విడుదల చేసింది.

**కృషికి గుర్తింపుగా ప్రభుత్వం సెలవు..**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన శాశ్వత కృషికి గుర్తింపుగా ప్రభుత్వం సెలవు దినాన్ని పాటించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు పెన్షన్ల మంత్రిత్వ శాఖ ఆఫీస్ మెమోరాండం జారీ చేసింది. ఈ క్రమంలో బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వచ్చే ఏప్రిల్ నెల 14న భారతదేశం అంతటా పారిశ్రామిక సంస్థలు సహా అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినంగా ప్రకటిస్తూ నోటిఫికేసన్ జారీ చేసింది. ఈ విషయాన్ని కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ సమాజంలో సమానత్వం అనే కొత్త శకాన్ని స్థాపించిన రాజ్యాంగ నిర్మాత, బాబా సాహెబ్ డాక్టర్ బీమ్ రావు అంబేద్కర్, అంబేద్కర్ సెలవు దినం. బాబా సాహెబ్ నమ్మకమైన అనుచరుడు, ప్రధాని నరేంద్ర మోడీ ఈ నిర్ణయం తీసుకోవడం ద్వారా దేశ ప్రజల మనోభావాలను గౌరవించారు అని గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు.

## భూకంపంతో అనూహ్య ఘటన

న్యూఢిల్లీ : మయన్మార్, థాయ్లాండ్ దేశాలను శుక్రవారం రెండు అత్యంత శక్తిమంతమైన భూకంపాలు కుదిపేసిన విషయం తెలిసిందే. ఈ ప్రకృతి విపత్తులో వెయ్యి మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. వేల సంఖ్యలో గాయపడ్డారు. అయితే, ప్రకంపనల సమయంలో చోట చేసుకున్న కొన్ని అనూహ్య ఘటనలు ఆలస్యంగా వెలుగులోకి వస్తున్నాయి. పురిటినొప్పులతో బాధపడుతున్న ఓ మహిళకు వైద్యులు వీధుల్లోనే డెలివరీ చేసిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది.ఈ ఘటన థాయ్లాండ్ రాజధాని బ్యాంకాక్ లో చోటు చేసుకుంది. భూ ప్రకంపనల నేపథ్యంలో బీఎన్హెచ్, కింగ్ చులాలాంగ్కార్న్ మెమోరియల్ ఆస్పత్రుల్లోని రోగులను వైద్యులు దగ్గర్లోని పార్కుకి తరలించారు. రోగులకు అక్కడే వైద్య సదుపాయాలు అందిస్తున్నారు. ఈక్రమంలో ఓ మహిళకు పురిటి నొప్పులు వచ్చాయి. దాంతో ఆమెను స్ట్రెచర్పై ఉంచి పార్క్ వద్ద డెలివరీ చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి ప్రస్తుతం వైరల్ అవుతోంది.

# అంబిటస్ ది స్కూల్ పై వస్తున్న వదంతులు పూర్తిగా అవాస్తవం

**అంబిటస్ ది స్కూల్ యాజమాన్యం**

**చౌటుప్పల్: జై భీమ్ న్యూస్**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో ఉన్న అంబిటస్ ది స్కూల్ పై వస్తున్న వదంతులు పూర్తిగా అవాస్తవమని అంబిటస్ ది స్కూల్ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ... అంబిటస్ ది స్కూల్ పై వస్తున్న వదంతులు పూర్తిగా అవాస్తవమని, పాఠశాల భవనం, పాఠశాల నడుపుటకు కావలసినటువంటి పూర్తి అర్హతలు పొంది పాఠశాలను నడుపుతున్నామని వారు అన్నారు. కావాలనే కొంతమంది కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పాఠశాలకు సంబంధించినటువంటి పత్రాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. పాఠశాల ఏర్పాటుకు అర్హత ఉన్న పత్రాలు తమ పాఠశాల కార్యాలయంలో నోటీసు బోర్డు నందు అందరికీ కనిపించే విధంగా ప్రదర్శనగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అంబిటస్ ది స్కూల్ పై వస్తున్నటువంటి వదంతులపై విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు ఎలాంటి అపోహలకు లోనవ్వకూడదని ఈ సందర్భంగా పత్రిక కు ఇచ్చిన ప్రకటన ద్వారా పాఠశాల యాజమాన్యం విజ్ఞప్తి చేసింది.




# కాజీపేటను రైల్వే డివిజన్ కేంద్రం చేయాలని డిమాండ్ తో కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంది

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**




కాజీపేట రైల్వే క్రూ కంట్రోల్ నుండి అసిస్టెంట్ లోకో పైలట్ పైలెట్స్, లోకో పైలెట్లను (రైల్వే ట్రైన్ డ్రైవర్లు), గార్డులను విజయవాడకు, ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు నిన్న 185 మంది అసిస్టెంట్ డ్రైవర్లను తరలిస్తున్నట్లు రైల్వే అధికారులు ఆర్డర్ విడుదల చేయటాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కాజీపేట రైల్వే సంగ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల మీడియా సమావేశంలో తీవ్రంగా ఖండించారు. కాజీపేటను రైల్వే డివిజన్ కేంద్రం చేయాలని డిమాండ్తో కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి కృషి చేస్తుందని, స్థానిక వరంగల్ ఎంపీ కడియం కావ్య నేతృత్వంలో రైల్వే మంత్రిత్వ శాఖకు, సికింద్రాబాద్ రైల్వే జనరల్ మేనేజర్ ల దృష్టికి తీసుకువెళ్లి కృషి చేస్తుంటే కొందరు అధికారులు లోపాయికారి కుట్రతో కాజీపేట రైల్వే డివిజన్ స్థాయిని తగ్గించడానికి కాజీపేట రైల్వే జంక్షన్ నుండి పలు విభాగాలను తరలిస్తూ నిర్వీర్యం చేస్తున్నారని అందులో భాగమే నిన్న 185 మంది రైల్వే అసిస్టెంట్ డ్రైవర్లను తరలిస్తున్నట్లు ఆర్డర్ విడుదల చేయడమని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గత 25 సంవత్సరాలుగా కాజీపేట క్రూ కంట్రోల్ నుండి డ్రైవర్లను గార్డులను తరలిస్తూ ఎన్నో ఇబ్బందులకు రైల్వే కార్మికుల మానసికక్షోభకు కొందరు అధికారులు గురి చేస్తుంటే గతంలో కూడా ఉద్యమాలు చేసి నిలిపి వేసే విధంగా అందరి సహాయ సహకారాలతో ఉద్యమించి కృషి చేసామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కాజీపేట రైల్వే జంక్షన్ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ మొదటినుండి కట్టుబడి ఉన్నదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలో పొందు పరిచిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ అదేవిధంగా రైల్వే వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ రిపేర్ యూనిట్ నిర్మాణం, ఫిట్ లైన్ ఏర్పాటు, కాజీపేట రైల్వే ప్లాట్ఫామ్స్ పెంచి ఇక్కడి నుండే పలు జిల్లాలకు, రాష్ట్రాలకు రైలు వెళ్లే విధంగా అభివృద్ధి చేస్తూ కాజీపేట రైల్వే జంక్షన్ ను డివిజన్ చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తుంటే కొందరు అధికారులు కక్ష సాధింపు చర్యలు చేస్తూ రైల్వే గార్డులను గతంలో 17 మందిని ఇటీవల ఇక్కడి నుంచి పంపించారని నిన్న 185 మంది అసిస్టెంట్ డ్రైవర్లను పంపిస్తున్నట్లు ఆర్డర్ విడుదల చేశారని వెంటనే ఈ చర్యలు నిలిపివేయాలని లేదంటే స్థానిక అన్ని రాజకీయ పార్టీల, స్వచ్ఛంద సంస్థలు, రైల్వే ట్రేడ్ యూనియన్ నాయకులతో జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసి ఉద్యమిస్తామని నాయిని రాజేందర్ రెడ్డి హెచ్చరించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బిజెపి నాయకులకు విజ్ఞప్తి రైల్వే పరంగా కాజీపేట డివిజన్ తేవడానికి కలిసి ముందుకు రావాలని కేంద్రంలో ఉన్న మీ ప్రభుత్వ కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ల ద్వారా సహాయ సహకారాలు అందించి కాజీపేట రైల్వే జంక్షన్ ను డివిజన్ చేయుటకు కలిసి రావాలని పిలుపునిస్తున్నామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ రజాలి, జిల్లా అధికార ప్రతినిధి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ అంకుస్, బంక సంపత్ యాదవ్, షేక్ అజ్గర్, ఇప్ప శ్రీకాంత్, తమ్మిడి మానస, బబ్లు, దువ్వ రాజు, దువ్వ రేవతి, గుర్రం అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈశాన మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాలను ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ



**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

మండి బజార్ లో నూతనంగా బ్రెయిన్ చైల్డ్ ఈశాన మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాలను మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ తో కలిసి మంత్రి కొండ సురేఖ గారు ప్రారంభించారు. హాస్పిటల్ నిర్వాహకులు నాణ్యమైన దంత సంరక్షణ సేవలు ప్రజలకు అందించాలని దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ కార్యక్రమంలో డా.హిందోళ, పిండి అరవింద్,విజయచందర్, కాంగ్రెస్ నాయకుడు శామంతుల శ్రీనివాస్, పట్టూరి సుధాకర్, కూరపాటి రాధికా, అరవింద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్వల భవిష్యత్తుకు ఈ ఉగాది తోడ్పడాలన్న ఎమ్మెల్యే నాగరాజు

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



తెలంగాణ రాష్ట్ర, వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీ విశ్వావసు నామ' సంవత్సర ఉగాధి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన గౌరవ వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మన తెలుగు వారందరికి మరియు తెలంగాణ రాష్ట్ర, వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికి శ్రీ విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఉగాది పండుగ ప్రజలందరికీ సకల శుభాలను పంచాలన్నారు. ప్రజల జీవితాల్లో సుఖ శాంతులు తేవాలని, కష్టాలు, నష్టాలు తొలగి ఆనందమయ జీవితాలకు ఈ పండుగ నాంధి కావాలని ఆకాంక్షించారు. 'షడ్రుచుల సమ్మేళనంతో ప్రారంభమయ్యే ఉగాది.. తెలుగు లోగిళ్లలో నూతన సంవత్సర శోభను తెస్తూ, కొత్త లక్ష్యాలకు, కొత్త ఆలోచనలకు, ప్రతి ఒక్కరి ఉజ్వల భవిష్యత్తుకు, తద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడాలన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీల వల్ల లబ్ధి పొందుతున్న ప్రజల జీవితాల్లో ఆనందాలు నిండాలన్నారు. ఈ శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో ఇంటింటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు నిండాలి అని, సమృద్ధిగా వర్షాలు కురువాలని, పంటలు బాగా పండాలని, రైతులు బాగుండాలని, సకల వృత్తుల వారు ఆనందంగా ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఉద్యోగాలను దశల వారీగా భర్తీ చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేస్తున్నందున నిరుద్యోగులకు ఈ ఏడాది ఉద్యోగ నామ సంవత్సరం కావాలని ఎమ్మెల్యే నాగరాజు కోరుకున్నారు.

## ఉగాది శుభాకాంక్షలు

**జోగు అంజన్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు**

**చౌటుప్పల్: జై భీమ్ న్యూస్**



తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శ్రీ విశ్వావసు నామ ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న. వారు మాట్లాడుతూ తెలుగు సంవత్సరం ఉగాది నుండి ప్రారంభమవుతున్న సందర్భంగా కొత్త సంవత్సరంలో తెలంగాణ ప్రజలు సుభిక్షంగా సంతోషంగా ఉండాలని వారు కోరారు వర్షాలు పడి పాడిపంటలతో రైతులు కర్షకులు కార్మికులు ఉద్యోగస్తులు వ్యాపారస్తులు ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలని వారు కోరారు.

## డక్స్ కంట్రోల్ టీం ఆధ్వర్యంలో కాజీపేట రైల్వే స్టేషన్ తనిఖీలు

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మత్తుపదార్థాల నియంత్రణలో తీసుకుంటున్న చర్యల్లో భాగంగా సీపీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు డ్రగ్స్ కంట్రోల్ టీం పోలీస్ జాగిలంతో కాజీపేట రైల్వే స్టేషన్ లో ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అనుమానిత వ్యక్తుల బ్యాగ్ లతో పాటు రైల్వే స్టేషన్ పరిసరాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఇన్స్ స్పెక్టర్ సురేష్, ఆర్ఐ శివకేశవులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# వికాసిస్ భారత్ పోటీల్లో కేయూ విద్యార్థుల ప్రతిభ

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కేంద్ర యువజన మంత్రిత్వ శాఖ నేతృత్వంలో ప్రతిష్టాత్మకంగా దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న వికాసిన్ భారత ప్రతిభ పాటవ పోటీలకు కాకతీయ యూనివర్సిటీ ఇంజనీరింగ్ విద్యార్థులు ఎం పికయ్యారు. ఈ మేరకు కేయూ కో ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ విద్యార్థులు, కళాశాల ఎన్ఎస్ఎస్ స్టూడెంట్స్. ఇంజనీరింగ్ మూడో ఏడాది ఐటీ విద్యార్థి టి. కార్తీక్, సీఎస్ఈ మూడో ఏడాది స్టూడెంట్ ఎన్ శ్రావ్యలు అత్యుత్తమ ప్రతిభ చూపారు. వీరువురు హైదరాబాద్లోని అనురాగ్ డీమ్డ్ వర్సిటీలో జాతీయ స్థాయి పోటీలకు హాజరయ్యారు. 75 ఏళ్ళ భారత రాజ్యాంగం అనే అంశంపై ప్రసంగం చేశారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.రమణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ దాసరి శైలజ, మామిడాల సౌజన్యలు అభినందనలు తెలిపారు.




# సమాజ అభివృద్ధిలో యువత ముందుండాలి

**కేయూ కో ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్ రమణ**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**




సమాజ అభివృద్ధిలో యువత ముందుండాలని కేయూ కో ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.రమణ ఉద్బోధించారు. శనివారం కేయూ కో ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాల జాతీయ సేవ పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్- 1, 2 నేతృత్వంలో విద్యార్థులు కళాశాల ఆవరణలో క్లీన్ అండ్ గ్లీన్ నిర్వహించారు. కళాశాల ఆవరణలోని చెత్త చెదారాన్ని శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ దాసరి శైలజ, మామిడాల సౌజన్యల నేతృత్వంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.రమణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజ అభివృద్ధికి యువత ముందుకు రావాలని అన్నారు. యువత తలచుకుంటే ఏదైనా సాధ్యమేనని చెప్పారు. యువత క్రమశిక్షణతో ముందుకు సాగాలని అన్నారు. తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించాలని అన్నారు. సమాజంలో ఎక్కువ మందిని ప్రభావితం చేసేది యువతనేనని ఉద్బోధించారు. కళాశాల ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ దాసరి శైలజ, మామిడాల సౌజన్యలు మాట్లాడుతూ.. కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శ్రమదానం చేసి కళాశాల ఆవరణం శుభ్రం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోధన బోధనేతర సిబ్బంది డాక్టర్ సంగాల ఎప్రామ్ రాజ్, బిటెక్-4 ఏడాది, ఈసీఈ, ఈఈఈ, సీఎస్ఈ స్టూడెంట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులు రావాలి

**ఉగాది సందర్భంగా కేసీఆర్ కీలక వ్యాఖ్యలు..**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండుగ పర్వదినం వేళ రాష్ట్ర ప్రజలకు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ (ఫార్మర్ సీఎం కేసీఆర్) శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగ (ఉగాది ఫెస్టివల్) సందర్భంగా ఓ ప్రకటనలో శుభాకాంక్షలు (విషెస్) తెలిపిన కేసీఆర్.. ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులు (చేంజెస్) రావాలని కోరుకున్నారు. సాగునీరుతో సమృద్ధిగా పంటలు పండేలా ప్రజలను దీవించాలని ప్రకృతి మాతను (మదర్ నేచర్) ప్రార్థించారు. అలాగే రైతన్నలు తమ వ్యవసాయ పనులను ఉగాది నుండి కొత్తగా ప్రారంభిస్తారని, వ్యవసాయ నామ సంవత్సరంగా (అగ్రికల్చర్ ఈయర్) ఉగాది నిలుస్తుందని కేసీఆర్ అన్నారు. ప్రకృతితో మమేకమై, వ్యవసాయ ఉత్పత్తి సంబంధాలలో పరస్పర సహకారం ప్రేమాభిమానాలతో పాల్గొనే సబ్బండ వర్ణాలకు, ఉగాది గొప్ప పర్వదినం అని తెలిపారు. ప్రజల శ్రామిక సాంస్కృతిక జీవనంలో, ఆది పండుగగా ఉగాదికి ప్రత్యేక స్థానం ఉన్నదని అన్నారు. చెట్లు పచ్చగా చిగురిస్తూ, ప్రకృతి మాత నూతనోత్సాహాన్ని సంతరించుకుంటుందని, అదే నూతనోత్సాహం ప్రజల జీవితాల్లో నిండాలని కేసీఆర్ కోరుకున్నారు. రైతన్నలు, సబ్బండ వర్గాల సంక్షేమం దిశగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్యాచరణ చేపట్టి, ప్రజల జీవితాల్లో మరింతగా గుణాత్మక మార్పును తీసుకురావాలని ఆశించారు. అప్పుడే విశ్వావసు నామ నూతన సంవత్సరానికి సంపూర్ణత లభిస్తుందని అన్నారు. ఇక ఉగాది పచ్చడి మాదిరి, జీవితంలో షడ్రుచులను ఆస్వాదిస్తూ ప్రతీ సందర్భాన్ని వివేచనతో ఎదుర్కోవడం ద్వారానే మంచి చెడులు అర్థమై జీవితానికి పరిపూర్ణత చేకూరుతుందని బీఆర్ఎస్ అధినేత తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో సాగునీరు తాగునీరు పుష్కలంగా లభించి, సమృద్ధిగా పంటలు పండి, ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరిసేలా దీవించాలని ప్రకృతి మాతను ప్రార్థిస్తున్నానని మాజీ సీఎం అన్నారు.



## మత్తు మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం

**డ్రగ్స్ ను నిర్మూలిద్దాం**





**నాచారం జై భీమ్ న్యూస్:**

శనివారం నాచారం పోలీస్ సిబ్బంది యాంటీ డ్రగ్ సోల్జర్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ విభాగం సహకారంతో మల్లాపూర్ లోని జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్‌లి లో డ్రగ్స్ మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు డ్రగ్స్, సైబర్ క్రైమ్ వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, మానసిక ప్రభావాలు, చట్టపరమైన పరిణామాలు నివారణ చర్యల గురించిలి అధికారులు వివరంగా తెలియజేశారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలని సూచించారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ సందేహాలను లిలిఅడిగి తెలుసుకున్నారు మత్తు పదార్థాలకు బానిసైన వ్యక్తులను సమాజం నుంచి వేరుచేయకుండా వారికి మానసిక భరోసా కల్పించి, పునరావాసం కల్పించాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రాజు పోలీస్ సిబ్బందిలి,యాంటీ నార్కోటిక్స్ సోల్జర్స్ సభ్యులు మోహన్ పాటిల్, సీహేచ్ ముక్కంటి, శ్రీశైలం మరాఠి స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ వీసీ ఆదర్శవంతులు

**విద్యా ప్రమాణాలకు వన్నెతెస్తున్న వీసీ ఆచార్య కుమార్**
**యావత్ తెలంగాణ విశ్వవిద్యాలయాల్లోనే ప్రదములుగా పేరు గడిస్తున్నారు**
**గత పదేళ్లలో ఓయూ విద్యా ప్రమాణాలు అణిచి వేయబడ్డాయి**
**ఆచార్య కుమార్ అధికారంలో పేద విద్యార్థులకు మేలు జరుగుతుంది**
**అన్నింటికన్నా విద్యా ప్రమాణాలను పెంచడమే తన లక్ష్యం**
**ఓయూ వీసీ పాలనను అభినందించిన జై భీమ్ చైర్మెన్**





**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**

ఉన్నత విద్యా ప్రమాణాలను పెంచడంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కుమార్ తెలంగాణలోని అన్ని విశ్వవిద్యాలయాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ కొనియాడారు. శనివారం వీసీ కార్యాలయంలో ఆచార్య కుమారును కలిసి అభినందించారు. అనంతరం వీసీతో జరిగిన సంభాషణను సంబోధిస్తూ తెలంగాణ రాష్ట్రంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యా బోధనలకు ఆదర్శంగాను ,ఆలయంగాను నిలువబోతుందని తెలిపారు. వీసి ఆచార్య కుమార్ ఉస్మానియా విశ్వవిద్యాలయ భవిష్యత్తును పూర్వ వైభవంనకు తీసుకురావడానికి కఠినమైన నిర్ణయాలతో పాటు కఠోర సాధన చేస్తున్నారన్నారు. మంచి ఎవరు చేసినా మంచేనంటూ పేద విద్యార్థుల కోసం మంచిని తలపెట్టే ఉస్మానియా వీసీకి విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దుతూ మేలు చేయడమే తప్ప కీడు తలపెట్టడం తెలియదన్నారు. అంత పెద్ద విశ్వవిద్యాలయంలో సాంకేతిక పరమైన ఉద్యమాలు గానీ నిరసనలు గాని కొనసాగే ఆస్కారం తప్పకుండా ఉంటుందన్నారు. ఏదేమైనా వీసి తన వ్యక్తిగత పరిజ్ఞానంతో విశ్వవిద్యాలయంలో మౌలిక వసతుల రూపకల్పనను అభివృద్ధి చెందిస్తుండడంతోపాటు పరిపాలన విద్యా బోధనపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిపాలన రంగాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. ఏది ఏమైనా కేవలం విద్యార్థులకు మేలు చేయాలనే ఆలోచన గొప్పవాళ్ళలో మాత్రమే కలుగుతుందన్నారు. ఇంత పెద్ద విశ్వవిద్యాలయానికి సామాజిక వర్గంతో సంబంధం లేకుండా ఉపకులపతిగా నియమించబడడం కేవలం ఆచార్య కుమార్ గొప్పతనమేనన్నారు. ఇంత పెద్ద బాధ్యతను కొనసాగిస్తూ ప్రభుత్వ విశ్వవిద్యాలయ విద్యను బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నందుకు గాను విశ్వవిద్యాలయంలోని అన్ని వర్గాలు సమిష్టిగా కలిసి మూడు సంవత్సరాలలో విశ్వవిద్యాల విద్యా ప్రమాణాలను పెంపొందించుకుంటూ అభివృద్ధికి సహకరించి ఆదర్శంగా నిలవాలని పిలుపునిస్తుండడంతో పాటు పేద విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యతను తన భుజస్కందాలపై వేసుకున్న వీసీ ఆచార్య కుమారును ప్రత్యేకంగా అభినందించారు.

“ మతం “ “ ప్రశ్న “ ను అంగీకరించదు !
“ ఆధిపత్యం “ “ ప్రశ్న “ ను అంగీకరించదు !
“ అహంకారం “ “ ప్రశ్న “ ను అంగీకరించదు !
“ దోపిడి “ “ ప్రశ్న “ ను అంగీకరించదు !
ఎందుకంటే ప్రశ్న మతాన్ని దేవుడ్ని ఆధిపత్యాన్ని
అహంకారాన్ని దోపిడీని అంతమొందిస్తుంది !
అందుకే ప్రపంచ వ్యాపితంగా “ ప్రశ్న “ ను అంతం
చేయాలని వేల సంవత్సరాలుగా మతవ్యవస్థ -
దోపిడీ వ్యవస్థ కలిసి అలుపెరగక పోరాటం
చేస్తూనే ఉన్నది !
కానీ “ ప్రశ్న “ ను అంతమొందించటం
ఏకాలంలోనూ ఎవరికీ సాధ్యం కాలేదు !
“ సూర్యు “ ని తొలి పొద్దులా ఉదయిస్తూనే ఉన్నది !
“ సూర్యోదయాన్ని “ ఎవరైనా ఆపగలరా ?
మీ డాక్టర్,బరిగెల శివ జై భీమ్ టీవీ ఫౌండర్,చైర్మన్



## రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

**అటవీ,పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**



**హైదరాబాద్: (జై భీమ్ న్యూస్)**

రాష్ట్ర ప్రజానీకం, ఉమ్మడి వరంగల్ వాసులకు తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఉగాది పర్వదినం సందర్భంగా శనివారం విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆమె శనివారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కొత్త సంవత్సరంలో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు నెలకొని, ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. తెలుగు సంవత్సరాది అయిన ఉగాది మన సంప్రదాయాలను, సంస్కృతిని ప్రతిబింబించేది మాత్రమే కాకుండా, నూతన ఆశలు, కొత్త లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లే అద్భుతమైన శుభదినమని సురేఖ పేర్కొన్నారు. ఉగాది పచ్చడి మాదిరిగా జీవితం కూడా చేదు, తీపి, కారం, వగరు, పులుపు, ఉప్పు రుచులతో కూడి ఉంటుందని, సమస్యలను సమర్థంగా ఎదుర్కొంటూ విజయపథంలో ముందుకు సాగాలని ప్రజలను కోరుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ తెలుగు భాషా గౌరవం, సంస్కృతి పరిరక్షణ, వ్యవసాయ రంగం అభివృద్ధి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపుదలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత శ్రద్ధ చూపించాలని సూచించారు. రైతులు, కార్మికులు, నిరుద్యోగ యువతకు కొత్త సంవత్సరంలో మరింత మంచి కలుగాలని అభిలషించారు.

## అచ్చయ్య పార్థివ దేహానికి పూలమాలు వేసి నివాళులర్పించిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

**చౌటుప్పల్: జై భీమ్ న్యూస్**



చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడుపల్లి గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గంధసిరి అచ్చయ్య అకాల మరణ వార్త తెలుసుకొని శనివారం రోజున వారి పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కోల్పోకుండా కుటుంబ సభ్యులకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటదని మునుగోడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మైనారిటీ అధ్యక్షులు అత్తర్ పాషా మున్నా ముషీర్, వీరేశం,అస్లాం, కృష్ణా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐలోని మల్లన్న హుండీ లెక్కింపు



**ఐనవోలు: (జై భీమ్ న్యూస్)**

ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో శనివారం హుండీ లెక్కించారు.మార్చి 4 నుంచి 25 రోజులకు గాను రూ. 25,96,561/ వచ్చాయి.వివిధ అర్జీత సేవ టిక్కెట్ల ద్వారా రూ.96,29,000/- ఆదాయం రాగా మొత్తం రూ. 1,22,25,561/- ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర రావు తెలిపారు. హుండీల్లో లభ్యమైన వెండి, బంగారాన్ని యధావిధిగా హుండీలోనే వేసి సీల్ చేసినట్లు తెలిపారు.ఈ లెక్కింపులో దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ డివిజన్ పరిశీలకులు డి అనిల్ కుమార్, ఐనవోలు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్స్ జి.పరమేశ్వరి,యాస్మిన్,శ్రీనివాస్ అర్చక సిబ్బంది, ఒగ్గు పూజారులు మజ్జిగ మహేందర్, అశోక్, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సేవాసమితి, మహబూబాబాద్ సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బండి రజినికి మాజీ ఎంపీ పరామర్శ

**పాల్గొన్న పలువురు మాల మహానాడు నాయకులు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హసన్ పర్తి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బండి రజనీకుమార్ తల్లి మరణించిన విషయం తెలుసుకొని ఆ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్, టిఆర్ఎస్ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ చింత సదానందాం, మాజీ కార్పొరేటర్ చింతల యాదగిరి, మాజీ సర్పంచ్ కుందూరు సాంబ రెడ్డి, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మన్నే బాబురావు, గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు లంకేశ్వరపు రామచంద్ర రావు, మాజీ వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సంపత్ రెడ్డి, మాల మహానడు రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి అశోక్, అంకిశ్వరపు ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# హైదరాబాద్‌లో లింక్ రోడ్ల నిర్మాణం

**ట్రాఫిక్ రద్దీని తగ్గించేలా నిర్మాణాలు**
**భూసేకరణకు వెనకాడకుండా రోడ్లు**
**అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్,మార్చి 29(జై భీమ్ న్యూస్):**

హైదరాబాద్ నగరంలో ప్రజావసరాలకు అనుగుణంగా లింక్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రోడ్ల విస్తరణకు అవసరమైన చోట బూసేకరణ చేపట్టాలని, ధర ఎక్కువైనా వెనక్కి పోవద్దని అన్నారు. ఆయా రహదారుల నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు వారికి సమయం కలిసి వచ్చేలా ఉండాలని, ఈ క్రమంలో అదనపు భూసేకరణకు కొంత అధిక వ్యయమైనా వెనుకాడవద్దని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాజధాని నగరంతో పాటు హెచ్ఎండీఏ పరిధిలో హైదరాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న అనుసంధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 49 రోడ్ల నిర్మాణం, విస్తరణపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల మధ్య అనుసంధానత పెంచడం, ప్రజలు ఎటువంటి అవాంతరాలు లేకుండా రాకపోకలు సాగించేందుకు వీలుగా రహదారుల నిర్మాణం ఉండాలని సీఎం ఆదేశించారు. ఈ క్రమంలో విశాల ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని సీఎం అన్నారు. అనుసంధాన రహదారుల నిర్మాణం, ప్రస్తుతం ఉన్న రహదారుల విస్తరణ విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# హిమాచల్ నుంచి విద్యుత్ కొనుగోళ్లు

**సిమ్లా,మార్చి29(జై భీమ్ న్యూస్) :**

తెలంగాణలో వేగంగా పెరుగుతోన్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని అవసరమైన విద్యుత్ కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ మేరకు హిమాచల్‌తో ఒప్పందాన్ని చేసుకుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఛత్తీస్‌ఘడ్‌తో ఒప్పందం చేసుకోగా ఇప్పుడు హిమాచల్‌తో ప్రబుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది. తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ-2025' ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్‌తో విద్యుత్ ఒప్పందం చేసుకోవడం జరిగిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ భద్రతను పెంచుకునే అంశంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర భాగస్వామ్యంతో ఆర్థికంగా మేలైనది, స్వచ్ఛమైన విద్యుత్‌ను పొందేందుకు ఈ ఒప్పందం గొప్ప ముందడుగన్నారు. శనివారం ఆయన హిమాచల్ రాజధాని సిమ్లాలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖుతో సమావేశమైన భట్టి.. విద్యుత్ ఒప్పందం కుదుర్చుకున్నారు. థర్మల్ పవర్‌తో పోల్చినప్పుడు జల విద్యుత్ వ్యయం తక్కువగా ఉంటుందని భట్టి అన్నారు. అంతేకాకుండా థర్మల్ పవర్ ఉత్పత్తి ఖర్చు ఏటా పెరుగుతూ ఉండగా.. హైడల్ విద్యుత్ ఉత్పత్తి ఖర్చు క్రమంగా తగ్గుతూ వస్తోందన్నారు. ఎక్కువ జీవనదులు ఉన్న రాష్ట్రం కావడంతో సంవత్సరంలో 9 నుంచి 10 నెలల పాటు నిరంతర హైడల్ పవర్ ఉత్పత్తికి అనువుగా ఉంటుందని అన్నారు. ఇక్కడ విద్యుత్ సరఫరా అధికంగా ఉండడమే ఒప్పందానికి కారణమన్నారు. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ ప్రజలకు తక్కువ ధరకు, పర్యావరణ హితమైన విద్యుత్‌ను అందించేందుకు అవకాశం ఉంటుంది. ఈ ప్రాజెక్టులను తెలంగాణ జెన్‌కో నామినేషన్ విధానంలో చేపడుతుందని భట్టి తెలిపారు. తెలంగాణలో నిరంతర విద్యుత్‌కు అంతరాయం లేకుండా అసవరమైన మేరకు కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ప్రజలపై భారం పడకుండా కూడా జాగ్రత్తలు తీసుకున్నామని డిప్యూటి సిఎం భట్టి అన్నారు.

## సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం

**సూర్యాపేట,మార్చి29(జై భీమ్ న్యూస్) :**

సన్నబియ్యం పంపిణీ రాష్ట్ర చరిత్లరో నిలిచి పోయే కార్యక్రమమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఉగాది రోజున ఇది ప్రారంభం కానుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మొత్తం కేబినెట్, ఎంపీలు హాజరు కాబోతున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాలని చెప్పారు. శనివారం మెల్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెల్లరేషన్ కార్డ్ దారులకు మూడు రంగుల కార్డ్... ఉన్నతులకు గ్రీన్ కార్డ్ అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. రాష్ట్రంలో 84శాతం జనాభాకు మేలు చేసే కార్యక్రమం చేపట్టబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉగాది రోజున ఆదివారం హుజూర్‌నగర్ వేదికగా ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి అర్హులందరికీ రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా మరో 30 లక్షల మందిని రేషన్‌కు అర్హులుగా గుర్తించబోతున్నట్లు వెల్లడించారు. పేదలకు త్వరలో ఉప్పు, పప్పు, చింతపండు వంటి సరకుల్ని కూడా రేషన్‌దుకాణాల ద్వారా అందిస్తామని చెప్పారు. దొడ్డుబియ్యం స్థానంలో సన్నబియ్యం పంపిణీ వల్ల రాష్ట్రంపై రూ.2,800 కోట్ల అదనపు భారం పడనుంది. ఆ భారాన్ని భరించాలని కేంద్రాన్ని కోరామని అన్నారు. దేశంలోనే పేదలకు సన్నబియ్యం అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలవబోతోందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో దాదాపు 84 శాతం మంది పేదలకు ఉచితంగా సన్నబియ్యం అందించబోతున్నామని చెప్పారు. ప్రతి లబ్ధిదారుకు 6 కిలోల బియ్యం ఇస్తాం. తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడైనా రేషన్ తీసుకోవచ్చని కూడా తెలిపారు. అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరుంటే కార్డులేకపోయినా రేషన్ తీసుకోవచ్చన్నారు. నా సుదీర్ఘ రాజకీయ అనుభవంలో ఇంత మంచి సంక్షేమ పథకాన్ని చూడలేదన్నారు. రేషన్‌కార్డుపై ప్రధాని ఫొటో గురించి ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని అన్నారు. కొత్తగా జారీచేసే వాటితో కలిపి రాష్ట్రంలో రేషన్‌కార్డుల సంఖ్య కోటికి, లబ్ధిదారులు 3.10 కోట్ల మంది అవుతారని అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. సన్న బియ్యాన్ని రాష్ట్ర అవసరాలకే వాడతాం. ఎఫ్‌సీఐకి ఇవ్వం. దొడ్డు బియ్యం మాత్రమే ఇస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు.

# పాస్టర్ 'హత్యపై' 'స్పష్టత' ఇవ్వని ప్రభుత్వం

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-**



తెలుగు రాష్ట్రాల్లోని క్రైస్తవులనే కాకుండా దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవ సమాజాన్ని ఒక్కసారిగా దుఃఖసాగరంలోనికి నెట్టివేసిన సంఘటనలో భాగంగా పాస్టర్ రెవరెండ్ పగడాల ప్రవీణ్ హత్య కేసు సంచలనంగా మారిందని డాక్టర్ బరిగెల శివ తన బాధను వ్యక్తపరిచారు. జరిగిన సంఘటన పట్ల అత్యంత లోతైన కోణంలో విచారణ అంశాలను పరిగణలోనికి తీసుకొని పాస్టర్ మరణం ముమ్మాటికి హత్యేనని నిర్ధారణకు రావాల్సి ఉందన్నారు. ప్రవీణ్ పగడాల పరిజ్ఞానాన్ని తట్టుకోలేకనే హతమార్చారని దిగ్భ్రాంతి చెందారు. పోలీస్ విచారణ పారదర్శకంగా జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైద్య నిపుణులు, పోస్టుమార్టం నివేదిక నిపుణులు, కేసును విచారిస్తున్న పోలీస్ అధికారులు హత్య ఆధారాలను స్పష్టంగా వివరించలేకపోతున్నారన్నారు. పాస్టర్ వాడిన వాహనానికి ఎక్కడ యాక్సిడెంట్ జరిగినట్లుగా ఆనవాళ్లు లేవన్నారు. పైగా తలకు సంబంధించిన భాగంలోనే బలమైన గాయాలు కావడంతో హత్య జరిగినట్లుగా తేలిపోతుందన్నారు. అనుమానాస్పద మృతిని చేదించాల్సిన అధికార యంత్రంగాలు తెలుగు రాష్ట్రాల ప్రజలను తప్పుదోవ పట్టించొద్దన్నారు. నిజాయితీని నిర్భయంగా విచారిస్తూ ప్రవీణ్ కేసుకు సంబంధించిన వివరాలను సంకోచించకుండా వెల్లడించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విచారణను వేగవంతం చేయకుండా క్రైస్తవ సమాజాన్ని రెచ్చగొట్టే ప్రయత్నాలకు పూనుకుంటుందన్నారు. ఇంత పెద్ద టెక్నాలజీ అందుబాటులో ఉన్నప్పటికీ హత్యను చేదించడంలో అధికారులు ఎందుకు నసుగుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్ని కుట్రలు పండిన ముమ్మాటికి అది హత్యేనన్న సంగతిని ప్రపంచమంతా పసిగట్టినట్టుగా ఎప్పుడో తేలిపోయిందన్నారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి తక్షణమే బయటకు వచ్చి క్రైస్తవులకు అండగా నిలవాలన్నారు. పాస్టర్ల జీవితాలకు రక్షణ లేకుండా చేస్తున్న ప్రభుత్వాలకు కాలమే తగిన రీతిగా బుద్ధి చెబుతుందన్నారు. సంఘటన జరిగిన పరిసర ప్రాంతాలను ఏ కోణంలో దర్యాప్తు చేస్తున్నారో వివరాలు బయటపడక ముందే కొన్ని సోషల్ మీడియా గ్రూపులలో యాక్సిడెంట్ గా తేలిపోయిందని ప్రచారాలు చేస్తుండడం ఎంతో బాధేస్తుందన్నారు. సమాజానికి నిజాయితీవంతమైన సమాచారాన్ని చేరావేయవలసిన మీడియా ఒక వర్గానికి అనుకూలంగా మరొక వర్గానికి వ్యతిరేకంగా ప్రచారాలు చేస్తుండడం క్రైస్తవుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తుందన్నారు. పాస్టర్ ప్రవీణ్ హత్యపై సాంకేతిక నిపుణులతో డిబేట్స్ నిర్వహించాల్సిందిపోయి ఎవరికి తోచిన విధంగా వాళ్ళు దుష్ప్రచారాలు చేస్తుండడం ఇకనైనా మానండి అంటూ హితవు పలికారు.

**కేసు విచారణ వేగవంతం చేయండి..**

వైసిపి ప్రభుత్వంలో ఉన్నప్పుడు చిన్నచిన్న కేసులకే అంగీలు చెంపుకునే కార్యక్రమాలు చేసిన కూటమి రాజకీయ నేతలు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన దైవజనులు రెవరెండ్ పగడాల ప్రవీణ్ హత్యపై స్పందించకుండా ఎందుకు తప్పించుకుంటున్నారు అంటూ తీవ్రంగా హెచ్చరించారు. విచారణ కొనసాగిస్తున్న పద్ధతిని పూర్తిగా తప్పు పట్టారు. కేవలం 6 కిలోమీటర్ల 300 మీటర్ల వ్యవధిలో సుమారు మూడు సీసీ కెమెరాలు రికార్డులను పరిశీలించిన అధికారులు ఎక్కడ చూసినా ప్రవీణ్ పాస్టర్ ఉపయోగించిన వాహనానికి యాక్సిడెంట్ జరిగినట్లుగా ఆనవాళ్లు కనిపించలేకున్నప్పటికీ కూటమి ప్రభుత్వం.... ప్రభుత్వ యంత్రాంగాలు మృతి పట్ల జరిగిన సంఘటనలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారే తప్ప నిజాన్ని సమాజానికి వ్యక్తపరచలేకపోతున్నారన్నారు. విచారణలో భాగంగా రాత్రి 11.31 నిమిషాలకు ప్రవీణ్ తన బైక్ పై కొవ్వూరు టోల్ గేటును క్రాస్ చేసిన సీసీ కెమెరా ఫుటేజ్ ని తీసుకున్న పోలీస్ అధికారులు 11:43 నిమిశాల వరకు సంఘటన జరిగిపోయినట్లుగా భావిస్తున్నప్పుడు కేవలం 12 నిమిషాల వ్యవధిలో ఏం జరిగిందనే దానిపై సమగ్ర విచారణ జరిపించాల్సి ఉందన్నారు. కొవ్వూరు టోల్ గేటు కు ముందు కొవ్వూరు టోల్గేట్ తర్వాత పాస్టర్ ప్రవీణ్ ప్రయాణం చేస్తున్న రహదారులపై ఉన్నటువంటి సెల్ఫోన్ టవర్ లొకేషన్స్ ఆధారంగా ఏ ఏ మొబైల్ నెంబర్ సంబంధించిన వ్యక్తులు ఆట్టి టవర్ లోకేషన్ పరిధిలో సంచరించారో నెట్వర్క్ ఆధారంగా పసిగట్టాల్సి ఉందన్నారు. వాహనాలు తాకినట్లుగా ఎక్కడ ఆనవాళ్లు లేనప్పుడు టోల్గేట్ క్రాస్ కాకముందుకే దాడి జరిగిందా టోల్గేట్ దాటాక దాడి జరిగిందా అనే కోణంలో విచారించాల్సి ఉందన్నారు. పోస్టుమార్టం రిపోర్ట్ లో విచక్షణ రహితంగా ముఖంపై దాడి జరిగినట్లు ఆనవాళ్లను రాసుకున్న వైద్య నిపుణులు ఇంత పెద్ద కేసులో ప్రాథమిక పోస్టుమార్టం నివేదికను ఎందుకు బయట పెట్టడం లేదంటూ తీవ్రంగా హెచ్చరించారు. వైద్య నిపుణులు కేసును తారుమారు చేసే ప్రయత్నాలు గనుక చేసినట్లయితే యావత్ క్రైస్తవ సమాజం సహించదని హెచ్చరించారు. సంఘటన జరిగిన ప్రాంతంలో కర్రలకు రక్తమున్నట్లు వ్యక్తిపై రాయల్ ఎన్ఫీల్డ్ వాహనము పూర్తిగా పడి ఉన్నట్లు కనిపిస్తున్నప్పటికిని అనుమానాస్పద కేసు వివరాలను హత్య కేసుగా నిరూపించడానికి ఎంత సమయం పడుతుందో ఇటు అధికారులు కానీ అటు ప్రభుత్వంగాని స్పష్టంగా తేల్చలేకపోతున్నారన్నారు. పాస్టర్ వాడిన మొబైల్ ఆధారంగా తనను వేధింపులకు గురిచేసిన ఫోన్ కాల్స్ ఆధారాలను మెసేజ్ ఆధారాలను తనపై వ్యక్తిగతంగా కక్ష సాధింపుతో సోషల్ మీడియాలో హెచ్చరిక పోస్టులు పెట్టిన వ్యక్తులను క్షుణ్ణంగా పరీక్షించి విచారించి కేసు దర్యాప్తును వేగవంతం చేయాలన్నారు. క్రైస్తవ ప్రపంచమంతా హత్య జరిగినట్లుగా నిర్ధారణకు వస్తుండగా కూటమి ప్రభుత్వం క్రైస్తవ పాస్టర్ను పొట్టన పెట్టుకున్నారని బదునాం మోయద్దన్నారు. కేసు విచారణకు సంబంధించిన పూర్తి ఆధారాలను త్వరగా వెలుగులోనికి తెచ్చి తెలుగు రాష్ట్రాల ప్రజలకు క్రైస్తవ సమాజానికి తెలియపరచాల్సిన అవసరం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యం చేస్తే అంత మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితులు వస్తాయన్న సంగతిని మర్చిపోవద్దన్నారు. ఆంధ్రప్రదేశ్ సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు మౌనం వీడి కేసు విచారణను, కేసు దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి హత్య కేసును చేదించి నిందితులను కఠినాతి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్రైస్తవుల మౌనాన్ని, క్రైస్తవుల సహనాన్ని, క్రైస్తవుల ఓపికను, క్రైస్తవుల క్రమశిక్షణను, పరీక్షించినట్లయితే పరిస్థితుల పరిణామం ప్రభుత్వం ఊహించని రీతిలో ఉంటుందని గుర్తుంచుకోవాలన్నారు.

**కేసు విచారణ వివరాలు..**


పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పట్ల అన్ని కోణాల్లో దర్యాప్తును కొనసాగిస్తున్న పోలీస్ అధికారులు దర్యాప్తును వేగవంతం చేస్తూ శనివారం పోలీస్ జోనల్ స్థాయి అధికారి ఐజి ప్రత్యేకంగా పత్రిక సమావేశం ఏర్పాటు చేసి కేసును విచారిస్తున్న కోణాన్ని పత్రికాముఖంగా తెలియజేశారు. ఐజి మాట్లాడిన విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించినప్పుడు కేసులో ప్రధానమైన మూడు భాగాలను విచారిస్తున్నట్లుగా తెలిపారు మొదట సీన్ ఆఫ్ అఫెన్స్ ఎంక్వయిరీ నివేదికలో ఎమ్మార్వో రాసిన లిఖితపూర్వక విచారణ తెలియజేశారు. రెండవదిగా మూడు సీసీ కెమెరాలు మధ్యలో డాక్టర్ల సమక్షంలో పోస్టుమార్టం నిర్వహించిన విధానాన్ని బాడీపై పగిలిన బలమైన గాయాలను నివేదికలో ఉన్నట్లు అట్టి నివేదికను వైద్య నిపుణులు......పోలీసు అధికారులకు సమర్పించినట్లు తెలిపారు. తదుపరి విచారణలో భాగంగా ఇంకా ఎఫ్ఎస్-ఎల్ రిపోర్ట్స్ రావాల్సి ఉందని వివరించారు. ప్రస్తుతము కేసు విచారణలో భాగంగా పాస్టర్ ప్రవీణ్ పగడాల ప్రయాణించిన మార్గాల్లో సీసీ కెమెరా ఫుటేజ్ కాకుండా సెల్ టవర్ లొకేషన్స్ ఆధారంగా అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా సంచరించినట్లయితే వాళ్ళ ఆధారాలను సేకరించడం కోసం నాలుగు బృందాలతో కూడిన క్లూస్ టీమ్స్ ఏర్పాటు చేసి విచారిస్తున్నామంటూ తెలిపారు. ప్రధానంగా పాస్టర్ మృతి పట్ల సోషల్ మీడియాలో పైన అపోహలకు తావిచ్చే విధంగా విచిత్రమైన పదజాలంతో దూషణలు పలుకుతూ సమాజాన్ని రెచ్చగొట్టే విధంగా పోస్టు పెట్టిన అనుచిత వాక్యాలతో కామెంట్స్ చేస్తూ సమాజాన్ని తప్పుతో పట్టించిన వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామంటూ హెచ్చరించారు. మొదట అనుమానాస్పదమైన కేసుగా ఎఫైర్ నమోదు చేసిన పోలీసు అధికారులు అనుమానాస్పద కేసును హత్య కేసుగా నిరూపించాల్సి ఉండగా యాక్సిడెంట్ కేసుగా చూపించడానికి ప్రయత్నాలు చేసుకుంటున్నారు ముమ్మాటికి ఇట్టి అత్య వెనుక ప్రముఖుల హస్తం ఉన్నట్లు క్రైస్తవ సమాజం భావిస్తుంది.అన్ని వర్గాల విచారణ అధికారులు క్రైస్తవ సమాజాన్ని తప్పుతో పట్టిస్తున్నారని క్రైస్తవ పాస్టర్లు అందులో వ్యక్తం చేస్తున్నారు. జరిగిన సంఘటనపై తీసుకొనపోయే చర్యలు ఏ విధంగా ఉంటాయో లేదో తెలియదు గాని పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిని నిజమైన కోణంలో దర్యాప్తు జరిగించి తగు న్యాయం చేయకపోతే పోలీసు విభాగంతో పాటు ప్రభుత్వం గోరంగా బదనమయ్యే అస్కారం ఉందని క్రైస్తవ సమాజం భావిస్తుంది. అధికారులు కేసు విచారణలో పారదర్శకత్వం పాటిస్తారా వైరవీలకు తలొగ్గుతారా వేచి చూడాలి.

# మయన్మార్‌లో వరుస భూకంపాలు

**భూ ప్రకంపనలతో వణికిపోతున్న జనాలు**
**ఇప్పటికే వేయి దాటిన మృతుల సంఖ్య**
**ముమ్మరంగా సహాయక చర్యలు**
**భారత్ సాయం అందచేత...ఆపరేషన్ బ్రహ్మగా నామకరణం**

**న్యూఢిల్లీ,మార్చి29(జై భీమ్ న్యూస్):**





మయన్మార్, థాయ్‌లాండ్‌లో సంభవించిన భూకంపం తీవ్ర విషాదాన్ని మిగలల్చింది. మయన్మార్‌లో మరోమారు శనివారం భూకంపం సంభవించడంతో ప్రజలు వణికిపోయారు. ఇప్పటి వరకు భూకంపంతో 1600మందికి పైగా మృతి చెందినట్లు తెలుస్తోంది. మయన్మార్, థాయ్‌లాండ్ దేశాలను శుక్రవారం రెండు అత్యంత శక్తిమంతమైన భూకంపాలు కుదిపేసిన విషయం తెలిసిందే. నిమిషాల వ్యవధిలోనే చోటు చేసుకున్న భూ ప్రకంపనలతో మయన్మార్, థాయ్ దేశాలు వణికిపోయాయి. రోడ్లు, వంతెనలు, ఎయిర్‌పోర్ట్‌లు దెబ్బతిన్నాయి. అనేక భవనాలు నేలమట్టమయ్యాయి. ఈ విపత్తులో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. ముఖ్యంగా మయన్మార్ ఈ విపత్తుకు తీవ్రంగా ప్రభావితమైంది. మృతుల సంఖ్య కూడా అక్కడ భారీగానే ఉంది. తాజా సమాచారం ప్రకారం రెండు దేశాల్లో భూకంపం కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 1,000 దాటింది. మయన్మార్‌లో కనీసం 1002 మంది మరణించినట్లు మయన్మార్ మిలిటరీ అధికారులు ఓ ప్రకటనలో వెల్లడించారు. మరో, 2376 మంది గాయపడినట్లు పేర్కొన్నారు. శిథిలాల కింద వందల మంది చిక్కుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రభావిత ప్రాంతాల్లో ముమ్మర సహాయ చర్యలు కొనసాగుతున్నట్లు వెల్లడించారు. శిథిలాల తొలగింపు తరవాత మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా.. బ్యాంకాక్ లో 10 మంది మరణించగా.. ఓ భారీ భవంతి కూలిన ఘటనలో దాదాపు 100 మంది నిర్మాణ కార్మికులు గల్లంతయ్యారు. అయితే రెండు దేశాల్లో మరణాల సంఖ్య 10 వేలు దాటే అవకాశం ఉన్నదని అమెరికా ఏజెన్సీ అంచనావేసింది. భూకంపం కారణంగా కూలిన 30 అంతస్థుల భవంతి కింద మరో 43 మంది చిక్కుకుపోయారు. వీరిని వెలికి తీసేందుకు సహాయకచర్యలు జరుగుతున్నాయి. అయితే మయన్మార్‌లో భూకంపం సంభవించిన వెంటనే ప్రధాన నరేంద్ర మోదీ ఆ దేశాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే భారత్ నుంచి ఆ దేశానికి సహాయపు సామాగ్రిని విమానంలో పంపించారు. భూవిలయంతో వణికిపోయిన మయన్మార్‌ను తాజాగా మరిన్ని ప్రకంపనలు కలవరపెడుతున్నాయి. శుక్రవారం అత్యంత తీవ్రతతో పలుసార్లు కంపించగా.. శనివారం కూడా ప్రకంపనలు వస్తున్నాయి. ఉదయం 11.53 సమయంలో 4.3తీవ్రతతో భూమి కంపించింది. మధ్యాహ్నం 2.30 గంటల తర్వాత 3.8 తీవ్రతతో ఒకసారి, తాజాగా 2.50 గంటల సమయంలో 4.7 తీవ్రతతో మరోసారి ప్రకంపనలు వచ్చినట్లు- భారత్‌లోని నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ వెల్లడించింది. భూకంప బాధిత దేశాన్ని ఆదుకునేందుకు అంతర్జాతీయ సమాజం తమవంతు సాయాన్ని పంపిస్తున్న సమయంలో తాజా ప్రకంపనలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. మయన్మార్‌లోని ఓ ప్రాంతంలో భూకంపం తర్వాత భూమిలో నుంచి నీళ్లు ఉబికి వస్తుండటం విస్మయానికి గురిచేసింది. ఒక్కోసారి వందల అడుగులు బోరు వేసినా దొరకని నీళ్లు భూకంపం దెబ్బకు పొంగుకుంటూ వస్తున్నాయని ఈ వీడియో చూసిన వాళ్లంతా నోరెళ్లబెట్టారు. అయితే.. భూకంపం వల్ల వాటర్ లైన్స్ పగిలిపోయి ఇలా అయి ఉండొచ్చని.. అంతేతప్ప ఇవి భూమి లోపల నుంచి వస్తున్న నీళ్లు కావని ఎక్కువ మంది నెటిజన్లు అభిప్రాయపడ్డారు. భూ ఫలకాల్లో మార్పులు సంభవించినప్పుడల్లా భూకంపాలు సంభవిస్తుంటాయి. నేపాల్, టిబెట్, భూటాన్, చైనాలోని ఎత్తైన ప్రాంతాలపై దీని ప్రభావం ఉంటుంది. భవిష్యత్‌లోనూ భూకంప ప్రమాదాలు పొంచి ఉన్నాయని సైంటిస్టులు హెచ్చరిస్తున్నారు. పలుచోట్ల ఎత్తైన ఆలయాలు, గోపురాలు కుప్పకూలాయి. మండాలెలో ఇర్రవడ్డీ నదిపై ఉన్న అతి పురాతన అవా బ్రిడ్జి కూలిపోయింది. ప్రకృతి విలయంతో వణికిన మయన్మార్, థాయ్‌లాండ్‌లను ఆదుకునేందుకు ప్రపంచ దేశాలు ముందుకొస్తున్నాయి. ఇప్పటికే భారత్.. 'ఆపరేషన్ బ్రహ్మ' కింద మయన్మార్‌కు 40 టన్నుల సహాయక సామగ్రిని పంపించింది. టెంట్లు, దుప్పట్లు-, స్లీపింగ్ బ్యాగులు, జనరేటర్లు ఆహార ప్యాకెట్లను అందించింది. 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని కూడా పంపించింది. అటు- అమెరికా, ఇండోనేషియా, చైనాలు కూడా అవసరమైన సాయం అందిస్తామని ప్రకటించాయి.

# జర్నలిస్టుపై ఫ్లెమింగ్ ఫైర్.. జూఖ ఆటపై మాస్ కౌంటర్!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చేతిలో ఓటమిని చవిచూసిన తర్వాత, జూఖ కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ ఒక జర్నలిస్ట్‌పై తీవ్రంగా స్పందించాడు. ఈ మ్యాచులో జూఖ 50 పరుగుల తేడాతో ఓడిపోయింది, 2008 తర్వాత చెపాక్ మైదానంలో =జదీ సాధించిన తొలి విజయం ఇది. ఈ ఓటమితో జూఖ కి ఈ సీజన్‌లో ఇది తొలి పరాజయం. మొదటి మ్యాచ్‌లో, మీరు దాదాపు 20 ఓవర్లలో 156 పరుగులు ఛేదించారు. ఈరోజు 146 పరుగులు మాత్రమే చేశారు. ఇది మీ క్రికెట్ ఆడే విధానం అని నాకు తెలుసు, కానీ ఇది కొంతవరకు పాతబడిపోయిందని మీరు అనుకుంటున్నారా? అని ఒక జర్నలిస్టు ప్రశ్నించాడు. దీనికి బదులుగా ఫ్లెమింగ్ మీరు నా ఆట తీరు గురించి ఏమి చెప్పాలని చూస్తున్నారు? మాకు ఫైర్ పవర్ లేనట్టుగా మీరు మాట్లాడుతున్నారు. కానీ మాకు అన్ని రకాల ఫైర్ పవర్ ఉంది. మీ ప్రశ్నకు నాకు అర్థం కావడం లేదు. క్రికెట్‌లో గెలుపోటములు సహజం. మనం మొదటి బంతి నుంచే దూకుడు ఆట ఆడకపోవడం వల్ల కొంత అదృష్టం మన దారిలోకి రాలేదని మాత్రమే చెప్పగలను. కానీ మేము క్రికెట్ యొక్క సానుకూల బ్రాండ్‌ను ఆడుతున్నాం. మమ్మల్ని తక్కువ అంచనా వేయకండి! అని వార్నింగ్ ఇచ్చాడు. దీనికి జర్నలిస్టు నేను నిన్ను తక్కువ అంచనా వేయడం లేదు అని చెప్పుకొచ్చినా, నువ్వు ఒక విధంగా అదే చేసావు. ఇది ఒక తెలివితక్కువ ప్రశ్న అని ఫ్లెమింగ్ మండిపడ్డారు. ఈ మాటల యుద్ధంతో విలేకరుల సమావేశం హాట్ టాపిక్‌గా మారింది. ఫ్లెమింగ్ జూఖ శైలి పాతదైపోయిందనే విమర్శను తిప్పికొట్టాడు. %జూఖ% చెపాక్ మైదానంలో హోమ్ అడ్వాంటేజ్ ఉందని చాలా మంది భావిస్తారు, కానీ ఫ్లెమింగ్ దాన్ని పూర్తిగా ఖండించాడు. చెపాక్ మైదానంలో హోమ్ అడ్వాంటేజ్ ఉండదని మేము చాలా సంవత్సరాలుగా చెబుతున్నాం. మేము రెండుసార్లు ఇతర మైదానాల్లో గెలిచాం, కానీ ఇక్కడ తగిన విధంగా ప్రదర్శించలేకపోతున్నాం. గత రెండు సంవత్సరాలుగా మేము వికెట్లను అర్థం చేసుకోలేకపోతున్నాం. ఇది పాత చెపాక్ కాదు. ఇక్కడ నలుగురు స్పిన్నర్లను ఆడించలేం. ప్రతి మ్యాచ్‌లో పిచ్ స్వభావం మారుతూ ఉంది, అందుకే మేము గెలవడానికి కొంత కష్టపడుతున్నాం. అని అన్నారు.






# పూరన్, మార్ష్ మెరుపులు

సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తొలి ఝలక్ తగిలింది. ఉప్పల్ వేదికగా లక్నో సూపర్ జె%ఋ%యింట్స్‌తో జరిగిన ఐపిఎల్ రెండో లీగ్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఐదు వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. హైదరాబాద్ నిర్దేశించిన 191పరుగుల లక్ష్యాన్ని లక్నో జట్టు 16.1ఓవర్లలో కేవలం ఐదు వికెట్లు కోల్పోయి సునాయాసంగా ఛేదించింది. ఓపెనర్ మార్ష్(52), పూరన్(70) ధనా ధన్ ఇన్నింగ్స్‌తో చెలరేగారు. వీరిద్దరూ లక్నోకు విజయాన్ని అందించారు. చివర్లో అబ్దుల్ సమద్(22నాటౌట్), డేవిడ్ మిల్లర్(13నాటౌట్) మరో వికెట్ పడకుండా మ్యాచ్‌ను ముగించారు. ఈ గెలుపుతో లక్నో జట్టు పాయింట్ల పట్టికలో 2వ స్థానానికి ఎగబాకింది. మరోవైపు సన్‌రైజర్స్ ఓటమితో (-0.12)తో 6వ స్థానానికి పడిపోయింది. అంతకుముందు హైదరాబాద్ బ్యాటర్లు ట్రివిస్ హెడ్, నితీశ్ కుమార్ బ్యాటింగ్‌లో రాణించారు. వీరికి తోడు క్లాసెన్, అంకిత్ వర్మ కూడా రాణించడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 190పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్‌కు శుభారంభం దక్కలేదు. అభిషేక్ వర్మ(6), ఇషాన్ కిషన్(0) నిరాశపరిచారు. దీంతో హైదరాబాద్ 15పరుగులకే 2వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ తర్వాత మరో ఓపెనర్ హెడ్(47), నితీశ్ కుమార్ కలిసి ఇన్నింగ్స్‌ను కుదుటపరిచారు. డేంజరస్ ఓపెనర్ ట్రావిస్ హెడ్‌ను లక్నో బౌలర్ ప్రిన్స్ బౌల్డ్ చేశాడు. ప్రిన్స్ యాదవ్ అద్భుత ఇన్‌స్వింగర్‌తో బోల్తా కొట్టించాడు. దాంతో, 76 వద్ద హైదరాబాద్ మూడో వికెట్ పడింది. లక్నో బౌలర్లు శార్దూల్‌కు నాలుగు, ఆవేశ్ ఖాన్, దిగ్వేష్, బిష్ణోరు, ప్రిన్స్‌కు ఒక్కో వికెట్ దక్కాయి.



## మరీ అలా అనేశాడేంటి భయ్యా..?

ఆర్సీబీ తమ సొంత స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్‌ను ఓడించింది. ధోని చివరిలో బ్యాటింగ్‌కు రావడంపై విమర్శలు వస్తున్నాయి. సెహ్వాగ్ ధోనిని ట్రోల్ చేశాడు. అశ్విన్‌కు ముందు ధోని బ్యాటింగ్‌కు రాకపోవడంపై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ, పటిష్టమైన చెన్నై సూపర్ కింగ్స్‌ను వాళ్ల సొంత గ్రౌండ్‌లో ఓడించిన తర్వాత ఆర్సీబీపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఎప్పుడో ఐపీఎల్ ప్రారంభ ఏడాదిలో సీఎస్కేను చెపాక్‌లో ఓడించిన ఆర్సీబీ.. మళ్లీ ఇన్నేళ్ల తర్వాత చెపాక్‌లో సీఎస్కేపై విజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్‌లో చివర్లో వచ్చి బ్యాటింగ్ చేసిన ధోనిపై విమర్శలు వస్తున్నాయి. టీమిండియా మాజీ క్రికెటర్, డాషింగ్ ఓపెనర్ వీరేందర్ సెహ్వాగ్ సైతం ధోనిని దారుణంగా ట్రోల్ చేశాడు. "చాలా త్వరగా బ్యాటింగ్‌కు వచ్చాడు" అంటూ ధోనిపై సెటైర్ వేశాడు.బ్యాటింగ్ చేసే ఎబిలిటీ ఉన్న ధోని.. మరీ 7 వికెట్లు కోల్పోయిన తర్వాత 9వ స్థానంలో బ్యాటింగ్‌కు రావడం ఎవరికీ అంత బాగా అనిపించలేదు. ఇదే విషయాన్ని సెహ్వాగ్ ప్రస్తావిస్తూ.. కాస్త వ్యంగ్యంగా సహజంగా చివరి రెండు ఓవర్లలో బ్యాటింగ్‌కు వచ్చే ధోని, ఈ సారి కాస్త ముందుగానే బ్యాటింగ్‌కు వచ్చాడుగా అంటూ పేర్కొన్నాడు. మరీ దారుణంగా రవిచంద్రన్ అశ్విన్ తర్వాత ధోని బ్యాటింగ్‌కి రావడం సీఎస్కే ఫ్యాన్స్‌కు కూడా రుచించలేదు. అశ్విన్ బ్యాటింగ్‌కి వచ్చే సమాచానికి సీఎస్కేకే ఓవర్‌కు దాదాపు 19 పరుగులు అవసరం. అంత క్లిష్ట పరిస్థితుల్లో తాను బ్యాటింగ్‌కు రాకుండా అశ్విన్‌ను పంపడం ఏంటని అంతా షాక్ అయ్యారు. అయితే శరీరం అంతగా సహకరించకున్నా.. కేవలం అభిమానుల కోసమే ఐపీఎల్ ఆడుతున్న ధోని.. గత సీజన్ నుంచి చివరి ఓవర్లలోనే బ్యాటింగ్‌కు వస్తున్న విషయం తెలిసిందే. ఆర్సీబీతో జరిగిన నిన్నటి మ్యాచ్‌లో ధోని 9వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చినా.. చివరి ఓవర్లలో భారీ షాట్లతో సీఎస్కే అభిమానులను సంతోష పెట్టాడు. మ్యాచ్ ఓడిపోయినా.. ధోని బ్యాట్ నుంచి సూపర్ షాట్ వచ్చాయి.. చాల్లే అంటూ సీఎస్కే ఫ్యాన్స్ ఓటమి బాధను దిగమింగుకున్నారు. మరి వచ్చే మ్యాచ్‌ల్లోనైనా ధోని ముందుగా బ్యాటింగ్‌కు వస్తాడో లేదో చూడాలి.



## సన్‌రైజర్స్ బౌలింగ్ గాడిలో పడాల్సిందే!

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లోనే అత్యంత విధ్వంసక బ్యాటింగ్ లైనప్ కలిగిన జట్టుగా సన్‌రైజర్స్ హైదరాబాద్ గుర్తింపు తెచ్చుకుంది. కిందటి సీజన్‌లో హైదరాబాద్ బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగి పోయారు. ఈ క్రమంలో ఎన్నో రికార్డులను తిరిగరాశారు. తాజాగా ఈ సీజన్‌లో జరిగిన తొలి మ్యాచ్‌లోనే హైదరాబాద్ బ్యాటర్లు దూకుడైన బ్యాటింగ్‌తో పెను ప్రకంపనలు సృష్టించారు. రాజస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇషాన్ కిషన్, ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్ తదితరులు విధ్వంసక బ్యాటింగ్‌తో చెలరేగి పోయారు. వీరిని కట్టడి చేయడంలో రాజస్థాన్ బౌలర్లు పూర్తిగా చేతులెత్తేశారు. తాజాగా లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన పోరులోనూ హైదరాబాద్ భారీ స్కోరే సాధించింది. గత మ్యాచ్‌తో పోల్చితే ఈసారి బ్యాటర్లు ఆశించిన స్థాయిలో రాణించలేక పోయారు. అయినా హైదరాబాద్ ప్రత్యర్థి ముందు 193 పరుగుల క్లిష్టమైన లక్షంను విధించడంలో సఫలమైంది.రెండు మ్యాచుల్లో సన్‌రైజర్స్ భారీ స్కోరును సాధించినా బౌలర్లు మాత్రం ఆ లక్ష్యాన్ని కాపాడుకునేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. తొలి మ్యాచ్‌లో 287 పరుగులు సాధించినా ప్రత్యర్థి బ్యాటర్లపై ఒత్తిడి తేవడంలో సన్‌రైజర్స్ బౌలర్లు విఫలమయ్యారు. పాట్ కమిన్స్, షమి, హర్షల్ పటేల్, ఆడమ్ జంపా వంటి ప్రపంచ స్థాయి బౌలర్లు ఉన్నా తొలి మ్యాచ్‌లో బౌలింగ్‌లో ఇబ్బందులు తప్పలేదు. రాజస్థాన్ బ్యాటర్లను కట్టడి చేసేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. తాజాగా లక్నోతో జరిగిన మ్యాచ్‌లోనూ బౌలింగ్ వైఫల్యం జట్టును వెంటాడింది. నికోలస్ పూరన్, మిచెల్ మార్ష్‌లపై సన్‌రైజర్స్ బౌలర్లు ఏమాత్రం ప్రభావం చూపలేక పోయారు. పూరన్, మార్ష్‌లు విధ్వంసక బ్యాటింగ్‌తో పరుగుల వరద పారించారు. పూరన్ అయితే ఆకాశమే హద్దుగా చెలరేగి పోయాడు. 26 బంతుల్లోనే 70 పరుగులు సాధించాడు. దీన్ని బట్టి అతని బ్యాటింగ్ ఏ స్థాయిలో సాగిందో ఊహించు కోవచ్చు.




## సెమీస్‌కు జకోవిచ్
## మియామీ ఓపెన్ టెన్నిస్ టోర్నీ



మియామీ ఓపెన్ టెన్నిస్ టోర్నీ సెమీఫైనల్లోకి మాజీ టాప్‌సీడ్ ఆటగాడు, సెర్బియాకు చెందిన నొవాక్ జకోవిచ్ ప్రవేశించాడు. గురువారం రాత్రి జరిగిన క్వార్టర్‌ఫైనల్లో జకోవిచ్ 6-3, 7-6(7-4)తో అమెరికాకు చెందిన సెబాస్టియన్‌ను చిత్తుచేశాడు. ఈ మ్యాచ్ సుమారు గంటా 24నిమిషాలసేపు సాగింది. ఇతర క్వార్టర్‌ఫైనల్ పోటీల్లో మెన్సిక్, ఫ్రిట్జ్ ప్రత్యర్థులను చిత్తుచేసి సెమీస్‌కు చేరారు. శనివారం జరిగే సెమీస్‌లో జకోవిచ్.. బల్గేరియాకు చెందిన డిమిట్రోవ్‌తో తలపడనున్నాడు. ముఖాముఖి పోరులో జకోవిచ్ 12-1 ఆధిక్యతలో ఉన్నాడు. ఇక అన్‌సీడెడ్ 19ఏళ్ల మెన్సిక్ 7-6(7-5), 6-1తో 17వ సీడ్ ఆర్థర్ ఫైల్స్‌ను చిత్తుచేశాడు. మరో పోటీలో ఫ్రిట్జ్ 7-5, 6-7(7-9), 7-5తో బెర్రెట్టినిని ఓడించి సెమీస్‌కు చేరాడు. ఇక మహిళల సింగిల్స్ ఫైనల్లోకి టాప్‌సీడ్, బెలారస్‌కు చెందిన అర్యానా సబలెంకా ప్రవేశించింది. సెమీస్‌లో సబలెంక 6-2, 6-2తో 6వ సీడ్ పోలిని(ఇటలీ)ని ఓడించింది. ఇక సంచలన విజయాలతో సెమీస్‌కు చేరిన చెక్ రిపబ్లిక్‌కు చెందిన 19ఏళ్ల అలెగ్జాండ్రా ఎలా జోరుకు బ్రేక్ పడింది. సెమీస్‌లో అలెగ్జాండ్రా 6-7(3-7), 7-5, 3-6తో అమెరికాకు చెందిన పెగూలా చేతిలో ఓటమిపాలైంది.

## 17 ఏళ్ల తర్వాత చెపాక్‌లో బెంగళూరు గెలుపు

చెపాక్ స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు 17ఏళ్ల తర్వాత విజయాన్ని నమోదు చేసింది. మే 21, 2008లో చెన్నైపై 14 పరుగులు తేడాతో నెగ్గిన బెంగళూరు జట్టు.. మళ్లీ 1655రోజుల తర్వాత 50 పరుగుల తేడాతో అదే మైదానంలో.. అదే జట్టుపై విజయం నమోదు చేసుకొంది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 196పరుగుల భారీ స్కోర్ నమోదు చేయగా.. ఆ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో చెన్నై జట్టు నిర్ణీత ఓవర్లు ముగిసేసరికి ఎనిమిది వికెట్లు కోల్పోయి 146 పరుగులే చేయగల్గింది. చెన్నై జట్టులో రచిన్ రవీంద్ర(41), జడేజా(25), ధోనీ(30నాటౌట్) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. బెంగళూరు బౌలర్లు హేజిల్‌వుడ్‌కు మూడు, యశ్ దయాల్, లివింగ్‌స్టోన్‌కు రెండేసి వికెట్లు దక్కాయి. అంతకుముందు రాయల్ ఛాలెంజర్స్ కెప్టెన్ రజత్ పాటిదార్(51) సూపర్ అర్థసెంచరీకి తోడు కోహ్లి, పడిక్కల్ కూడా బ్యాట్ ఝుళిపించడంతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) జట్టు భారీస్కోర్‌ను నమోదు చేసింది. చెపాక్ వేదికగా చెన్నై సూపర్‌కింగ్స్‌తో శుక్రవారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 196పరుగులు చేసింది. టర్నింగ్ పిచ్ మీద ఇది కొండంత లక్ష్యమే. టాస్ గెలిచిన రుతురాజ్ గైక్వాడ్ బెంగళూరును బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. తొలి మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్‌పై చెలరేగిన ఓపెనర్ ఫిలిప్ సాల్ట్(32), చెపాక్‌లోనూ చితక్కొట్టాడు. విరాట్ కోహ్లీ(16)తో కలిసి జట్టుకు శుభారంభం ఇచ్చాడు. విరాట్ తడబడినా సాల్ట్ తన విధ్వంసంతో ఆర్సీబీ స్కోర్ బోర్డు పరుగులు పెట్టింది. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని నూర్ అహ్మద్ విడదీశాడు. ఫ్రంట్‌ఫుట్ వచ్చిన సాల్ట్‌ను ధోనీ మెరుపు వేగంతో స్టంపింగ్ చేశాడు. దాంతో, 45 వద్ద ఆర్సీబీ మొదటి వికెట్ పడింది. అనంతరం కోహ్లీ జతగా దేవ్‌దత్ పడిక్కల్(27) దూకుడు కొనసాగించాడు. రవీంద్ర జడేజా బౌలింగ్‌లో 4, 4, 6 బాదడంతో పవర్ ప్లేలో ఆర్సీబీ వికెట్ నష్టానికి 56 పరుగులు చేసింది. అయితే.. వేగంగా ఆడే క్రమంలో పడిక్కల్.. అశ్విన్ బౌలింగ్‌లో గైక్వాడ్ చేతికి దొరికిపోయాడు.



## ఆ.. విషయంలో విజయం సాధించాం



'మా 'మ్యాడ్ స్క్వేర్' సినిమా తెలుగు రాష్ట్రాలలో ఉదయం 8 గంటల షోతో మొదలై, సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకుంది' అని సమర్పకులు సూర్యదేవర నాగవంశీ చెప్పారు. బ్లాక్ బస్టర్ చిత్రం 'మ్యాడ్'కి సీక్వెల్‌గా రూపొందిన చిత్రం 'మ్యాడ్ స్క్వేర్'. నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ప్రధాన పాత్రలు పోషించారు. కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్‌తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య నిర్మించారు. ఈ చిత్రానికి సూర్యదేవర నాగవంశీ సమర్పకులు. ఈ సినిమా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చి, మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో నిర్వహించిన సక్సెస్‌మీట్‌లో సమర్పకులు సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, 'భారీ ఓపెనింగ్స్ వస్తున్నాయి. కొన్ని ఏరియాల్లో 'మ్యాడ్' క్లోజింగ్ కలెక్షన్స్, మొదటిరోజే దీనికి వచ్చే అవకాశం ఉంది. మేము ముందు నుంచి చెబుతున్నట్టు, ప్రేక్షకులను నవ్వించడమే లక్ష్యంగా ఈ సినిమాని రూపొందించాం. ఆ విషయంలో విజయం సాధించాం. ఈ వేసవిలో ప్రేక్షకులు మా సినిమా చూసి బాగా నవ్వుకోవాలని కోరుకుంటున్నాం. కుటుంబ ప్రేక్షకులకు కూడా ఈ సినిమా బాగా నచ్చుతుంది' అని అన్నారు. నిర్మాత హారిక సూర్యదేవర మాట్లాడుతూ, 'మా సినిమాని ఆదరిస్తున్న ప్రేక్షకులకు ముందుగా కృతజ్ఞతలు. మా కష్టానికి తగ్గ ఫలితం దక్కడం చాలా సంతోషంగా ఉంది. కాలేజ్ స్టూడెంట్స్ మాత్రమే కాకుండా, ఫ్యామిలీ ఆడియన్స్ కూడా సినిమాకి వస్తున్నారు. సినిమా చూస్తూ అందరూ నవ్వుతూనే ఉన్నారు.

## 'రాబిన్‌హుడ్' కి అద్భుతమైన స్పందన



'మా 'రాబిన్ హుడ్' సినిమాకి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన రెస్పాన్స్ రావడం చాలా ఆనందంగా ఉంది. మేము సినిమాని థియేటర్స్‌లో చూసి వచ్చాం. ఆడియన్స్ అందరూ చాలా బాగా ఎంజాయ్ చేస్తున్నారు' అని నిర్మాత వై. రవిశంకర్ చెప్పారు. నితిన్, శ్రీలీల జంటగా నటించిన చిత్రం 'రాబిన్‌హుడ్'. వెంకీ కుడుముల దర్శకుడు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించింది. శుక్రవారం ఈ చిత్రం రిలీజై, హౌస్‌ఫుల్ కలెక్షన్స్‌తో సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ వెంకీ కుడుముల మాట్లాడుతూ, 'నితిన్ పెర్ఫార్మెన్స్‌తో పాటు వెన్నెల కిషోర్, రాజేంద్రప్రసాద్ ట్రాక్‌ని హిలేరియస్‌గా ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తున్నారు. అలాగే క్లైమాక్స్‌లో వచ్చే ఎమోషన్, ట్విస్ట్‌ల గురించి గొప్పగా మాట్లాడుతున్నారు. చిన్నపిల్లలు కూడా చాలా ఎంజాయ్ చేస్తున్నారు. వార్నర్ క్యామియోకి కూడా చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ ఉగాదికి చాలా మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్ అవుతుంది' అని అన్నారు. 'ఈ సినిమా సమ్మర్‌కి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా నిలుస్తుంది. ప్రతి షోకి కలెక్షన్స్ పెరుగుతూ వెళ్తున్నాయి. గ్రాడ్యువల్‌గా ఈ సినిమా పెరుగుతూ వెళ్తుందని గట్టిగా నమ్ముతున్నాం. డిస్ట్రిబ్యూటర్స్ అందరు కాల్ చేసి చాలా బాగుందని ఫీడ్ బ్యాక్ ఇస్తున్నారు' అని నిర్మాత వై.రవిశంకర్ తెలిపారు.

## కర్మణ్యే వాధికారస్తే టీజర్ విడుదల





శ్రతు ప్రధాన పాత్ర పోషించిన చిత్రం 'కర్మణ్యే వాధికారస్తే'. వర్తమాన ప్రపంచంలో జరుగుతున్న ఘటనల ఆధారంగా వైవిధ్యభరితమైన కథాంశంతో ఈ సినిమా తెరకెక్కింది. ఈ నేర ప్రపంచంలో జరిగే ఉదంతాలను కర్తవ్యమే బాధ్యతగా భావించే ఓ పోలీసు అధికారుల బృందం ఏ విధంగా ఎదుర్కొంది అనేది ఈ సినిమా కథాంశం. అమర్‌దీప్ చల్లపల్లి ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. డిఎస్ఎస్ దుర్గా నిర్మించారు. బ్రహ్మాజీ, మాస్టర్ మహేంద్రన్ ప్రధాన పాత్రల్లోనూ, పృథ్వీ, శివాజీరాజా, శ్రీసుధా, బెనర్జీ, అజరురత్నం ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. ఐరా దయానంద్‌రెడ్డి ఈ చిత్రంతో పరిచయమవుతున్నారు. విశాఖపట్టణం, హైదరాబాద్‌లో ఈ సినిమా షూటింగ్ పూర్తయ్యింది. ప్రస్తుతం ప్రసాద్ ఫిలిం ల్యాబ్, సారథి స్టూడియోస్‌లో నిర్మాణాంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. వేసవికానుకగా ఈ సినిమా విడుదల కానుంది. శుక్రవారంనాడు చిత్ర యూనిట్ టీజర్‌ను విడుదల చేసింది. శివకుమార్ పెళ్ళూరు కథ, సంభాషణలు సమకూర్చారు. గ్యానీ సంగీతాన్ని అందించారు.




# 22 ఏళ్ల విజయ ప్రస్థానం

విజయమనేది ఏ ఒక్కరిని రాత్రికి రాత్రే వరించదు. తన బలము, బలహీనతలను బేరిజు వేసుకుని, జయపజయాలను సమానంగా స్వీకరిస్తూ, ఉన్నత లక్ష్యాన్ని సాధించాలనే పట్టుదలతో శ్రమించే వ్యక్తులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు. సరిగ్గా పైన చెప్పిన విషయాలు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ విషయంలో అక్షర సత్యాలు. ఈ రోజు ఆయనకు ఐకాన్‌స్టార్ అనే కిరీటం, ప్రపంచస్థాయి గుర్తింపు, ఉత్తమ నటుడిగా నేషనల్ అవార్డు.. ఇవన్నీ రాత్రికి రాత్రే వరించలేదు.. దీని వెనుక 22 ఏళ్ల పట్టుదల, ఆత్మవిశ్వాసం, అనుకున్నది సాధించాలనే తపన అతన్ని కార్యోన్ముఖుడిని చేసింది. గంగోత్రి సమయంలో ఆయన ఓ సాధారణ హీరో.. ఇప్పుడు ప్రపంచ స్థాయి గుర్తింపు, భారతదేశంలో అత్యున్నత స్థానంలో ఉన్న హీరోల్లో ఒకరిగా నిలిచాడు. పుష్ప-2- చిత్రంతో భారతదేశంలోనే అత్యధిక వసూళ్లు సాధించిన తొలిచిత్రంగా సరికొత్త రికార్డును నెలకొల్పి విజయపథంలో దూసుకెళ్లిన ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ తొలిచిత్రం గంగోత్రి విడుదలై నేటికి 22 ఏళ్లు%౯% అంటే నటుడిగా ఐకాన్‌స్టార్ 22 ఏళ్లు పూర్తిచేసుకున్నాడు. గంగోత్రి సినిమాతో తన సినీ ప్రయాణాన్ని ప్రారంభించిన అల్లు అర్జున్, తనపై వచ్చిన విమర్శలను సవాల్‌గా తీసుకున్నాడు.. మలిచిత్రం 'ఆర్య'లో తన మేకోవర్‌తో అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఆ చిత్రంలో వన్‌సైడ్ లవర్ ఆర్యగా ఆయన నటనకు వచ్చిన ప్రశంసలు అన్నీ ఇన్నీ కావు. ఇక ఈ చిత్రమే ఆయన కెరీర్‌కు టర్నింగ్ పాయింట్ నిలిచింది. ఇక సినిమా సినిమాకు ఇంతింతయు, నటుడింతయి అన్న చందాన తన స్టార్‌డమ్‌ను పెంచుకుంటూ ఎవరూ ఊహించని ఉన్నతస్థానంలో నిలిచాడు. ఇక అల్లు అర్జున్ ఆర్య-2, పరుగు, బన్నీ, హ్యాపీ, వంటి కమర్షియల్ సినిమాల మధ్యలో 'వేదం' వంటి కాన్సెప్ట్ ఓరియెంటెడ్ సినిమాలో నటించి నటుడిగా మరో మెట్టు ఎదిగాడు. గోన గన్నారెడ్డి వంటి చరిత్ర యోధుడి పాత్రలో నటించి ఇలాంటి పాత్రలు కూడా తాను చేయగలనని నిరూపించుకున్నాడు. అంతేకాదు తెలుగు సినీ పరిశ్రమలో మొట్టమొదటి సారి సిక్స్‌ప్యాక్ బాడీ చూపించిన హీరోగా 'దేశ ముదురు'లో కనిపించి అందరిని సంభ్రమశ్చర్యాలకు గురిచేశాడు. డీజే దువ్వాడ జగన్నాథం, బద్రీనాథ్ చిత్రల్లో వైవిధ్యమైన పాత్రలో మెప్పించి అల్లు అర్జున్ ఏ సినిమా చేసిన ఆ పాత్రలోకి ఒదిగిపోయేవాడు. ఇద్దరమ్మాయిలతో, నా పేరు సూర్య వంటి చిత్రాలతో మెప్పించిన ఈ ఐకాన్‌స్టార్ సరైనోడు, రేసుగుర్రం చిత్రాలతో కమర్షియల్ చిత్రాల పవర్ ఏమిటో నిరూపించాడు.

## ఉగాది రోజున 'ఆదిత్య 369' రీ-రిలీజ్ ఫంక్షన్



నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా రూపొందిన క్లాసిక్ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'ఆదిత్య 369' 4కె డిజిటలైజేషన్, 5.1 సౌండ్‌తో ఏప్రిల్ 4న రీ రిలీజ్ కానుంది. 1991లో విడుదలై సంచలన విజయాన్ని సాధించిన ఈ సినిమా రీ-రిలీజ్ సందర్భంగా ఆదివారం ఉగాది రోజున నందమూరి బాలకృష్ణ తో సహా చిత్రంలోని నటీ నటులు, సాంకేతిక నిపుణులతో హైదరాబాద్‌లో రీ- రిలీజ్ ఫంక్షన్ ఏర్పాటు చేశారు శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణ ప్రసాద్. ఈ సందర్భంగా శివలెంక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ "నందమూరి బాలకృష్ణ రెండు విభిన్న పాత్రల్లో అలరించి, మా సంస్థకి భారీ విజయాన్ని, చిరస్మరణీయ గుర్తింపుని అందించిన 'ఆదిత్య 369' చిత్రాన్ని ఏప్రిల్ 4న రీ-రిలీజ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఆ సంతోషాన్ని పంచుకోవడానికి మా నటీనటులు, సాంకేతిక నిపుణులు, మీడియా సమక్షంలో ఈ ఉగాదికి రీ-రిలీజ్ ఫంక్షన్ ఏర్పాటు చేశాము. దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు ఈ సినిమాను తెలుగు చలనచిత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా తీర్చిదిద్దారు"అని అన్నారు.



## దర్శకుడిగా మారిన స్టార్ హీరో

పలువురు హీరోలు దర్శకులుగా మారిన సందర్భాలు గతంలో చూశాం. తమ సినిమాలను తామే డైరెక్ట్ చేసుకొని సక్సెస్‌ని అందుకున్న వాళ్లు చాలా మందే ఉన్నారు. ఇప్పుడు మరో హీరో ఇదే బాటలో నడవనున్నాడు. బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ నటించిన క్రిష్ సిరీస్ ఎంతటి సక్సెస్ సాధించిందో అందరికీ తెలిసిందే. ఇప్పటివరకూ ఈ సిరీస్‌లో వచ్చిన మూడు సినిమాలు ఘన విజయాన్ని అందుకున్నాయి. అయితే ఈ సిరీస్‌లో రానున్న నాలుగో చిత్రానికి హృతిక్ రోషన్ దర్శకత్వం వహించనున్నారు. ఈ విషయాన్ని హృతిక్ తండ్రి, దర్శకుడు రాకేశ్ రోషన్ అభిమానులతో పంచుకున్నారు.క్రిష్ చిత్రాలకు ఇప్పటివరకూ రాకేశ్ రోషనే దర్శకత్వం వహించారు. కానీ, తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆయన క్రిష్-4 సినిమాకు దర్శకత్వం వహించడం లేదని తెలిపారు. దీంతో ఈ సినిమాకు దర్శకత్వం ఎవరూ చేస్తారా..? అని చర్చ జరిగింది. ఈ క్రమంలో రాకేశ్.. హృతిక్‌ని దర్శకుడిగా పరిచయం చేస్తున్నట్లు చేసిన పోస్ట్ అభిమానుల్లో ఆనందం నింపింది. "25 ఏళ్ల క్రితం నిన్ను నటుడిగా పరిచయం చేశాను. ఇప్పుడు మళ్లీ 25 ఏళ్ల తర్వాత నేను, ఆదిత్యచోప్రా నిన్ను దర్శకుడిగా పరిచయం చేస్తున్నాము. దర్శకుడిగా కూడా నువ్వు ఎన్నో విజయాలు అందుకోవాలి. ప్రతిష్టాత్మక 'క్రిష్-4'కి దర్శకత్వం వహించడం ఆనందంగా ఉంది" అంటూ రాకేశ్ రోషన్ పోస్ట్ చేశారు. దీనిపై అభిమానులతో పాటు సెలబ్రిటీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హృతిక్‌కి ఆల్ ది బెస్ట్ చెబుతూ.. కామెంట్ చేస్తున్నారు.